## ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి




8లో..

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త: ఈ నెల 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. 17వ తేది నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై గురువారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# వీడని చిక్కుముడులు
# తొలగని సమస్యలు

2 లో..

- యాదాద్రి జిల్లాలో ఆగని మాఫీ మంటలు
- రెన్యువల్ చేయకుండానే చేతులెత్తేసిన బ్యాంకులు
- చేజారుతున్న రుణమాఫీ నిధులు
- రైతుల నుంచి వెల్లువెత్తుతున్న అసంతృప్తి, నిరసనలు
- బ్యాంకు సిబ్బందిని నిర్బంధిస్తున్న అన్నదాతలు
- సమస్యల పరిష్కారంపై నిలదీస్తున్న కర్షకులు
- నీళ్ళు నములుతున్న నిర్వాహకులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




భువనగిరి ప్రభాతవార్త: నెలలు గడుస్తున్నా.. రుణమాఫీ చిక్కుముడులు వీడకపోవడం ... సమస్యలు తొలగకపోతుండడంతో యాదాద్రి జిల్లాలో అన్నదాతల ఆక్రోశాలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. అన్ని అర్హతలు ఉన్నా అనేకమంది అన్నదాతలకు రుణమాఫీ నిధులు అందకుండా పోతుండడంతో జిల్లా వ్యాప్తంగా నిరసనలు అసంతృప్తి ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సహకార సంఘాల్లో కనీసం 50 శాతం మంది రైతులకు అర్హత ఉండి రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలను కొంతమంది రైతుల కుటుంబాలకు అంటగట్టడంతో అనేక కుటుంబాలు మాఫీ నిధులను అందుకోలేకపోయారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కేంద్ర బృందం



8లో..

- జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల నుండి వివరాల సేకరణ
- బాధితులతో నేరుగా మాట్లాడిన బృందం సభ్యులు
- వివిధ విభాగాల అధికారులకు పలు సూచనలు

కోదాడ ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన కోదాడ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముప్పు ప్రాంతాలైన అనంతగిరి మండలం గోండ్రియాల, కోదాడ మండలం తొగర్రాయి, నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురంలను కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో గురువారం

# భారీ నష్టం

- ఆదుకోవాలని కేంద్ర బృందానికి రైతుల వేడుకోలు
- క్షేత్రస్థాయిలో పరిశీలన
- నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని ప్రకటన



2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట: కోదాడ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముప్పు ప్రాంతాలైన అనంతగిరి మండలం గోండ్రియాల, కోదాడ మండలం తొగర్రాయి, నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురంలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం కోదాడ నియోజవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలు వల్ల వరద నష్టం అంచనాల కోసం క్షేత్ర స్థాయిలో గురువారం గోండ్రియాల, తొగర్రాయి, కాగిత రామ చంద్రపురం గ్రామాలలో కేంద్ర అధికారఉల బృందం పర్యటించారు. ఈ బృందంలో కల్నల్ కేపీ సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్పలు కోదాడ నియోజవర్గంలో పర్యటించి వరద ముప్పుకి గురైన ఇండ్లను వరదలో మునిగిన అలాగే ఇసుక మేటలు పెట్టిన పొలాలను, వరదతో దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలను పరిశీలించారు. నిరుపేదలం భరించలేని నష్టం జరిగింది.

# వీడని చిక్కుముడులు తొలగని సమస్యలు





**మొదటి పేజీ తరువాయి**

దేవుడు వరమిచ్చినా.. పూజారి కనుకరించడం లేదన్న చందనంగా భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘంలో పంట రుణాలు పొందిన రైతుల పరిస్థితి తయారయింది.. రుణమాఫీ కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూసిన అన్నదాతలకు చివరకు నిరాశ మిగిలింది. ప్రభుత్వం నిర్ణయంతో తమ కష్టాలు తీరుతాయని భావించిన వారి ఆశలు ఆడియాసలే అయ్యాయి. మాఫికి తర్వాత ఉన్న జాబితాలో తమ పేరు ఎందుకు లేదో తెలియక పలువురు రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చందుపట్ల సహకార సంఘంలో పాస్ పుస్తకాలు తాకట్టు పెట్టి అనేకమంది పంట రుణాలు పొందారు. ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని అమలు చేసి రెండు నెలలు గడిచిపోతున్నా ఈ సహకార కేంద్రాల నుంచి పంట రునాలు పొందిన ఏ ఒక్క రైతుకు తిరిగి పంట రుణాలు అందిన దాఖలాలు కనుచూపుమేరా కనిపించడం లేదు. ఈ సహకార కేంద్రంలో సుమారుగా 2988 మంది రైతుల గాను సుమారుగా రూ.42 కోట్ల పంట రుణాలను డీసెంబర్ 9, 2023 నాటికి పంపిణీ చేశారు. నిర్దేశించిన గడువులోపు రైతు వారి వివరాలను ప్రభుత్వానికి స్థానిక సీఈఓ నివేదికలు పంపించారు. కొండంత ఆశయంతో ప్రభుత్వం మాపీ చేసిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కుతుందని కలలుగన్న రైతులు ఆశలన్నీ అడి ఆశలుగానే మిగిలిపోయే తప్ప ఏ ఒక్క రైతుకు నేటి వరకు తిరిగి పంట రుణాలు ఇచ్చిన దాఖలాలు మచ్చుకైనా కనిపించిన దుస్థితి నెలకొన్నది. ఈ విషయంపై పంటరుణాలు 200 పొందిన రైతులు నిత్యం చందుపట్ల సహకార సంఘం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనికరం చూపడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వాస్తవంగా చందుపట్ల సహకార సంఘం నుంచి 2988 మంది రైతులకు సుమారు 42 కోట్లు మాఫీ జరగాల్సిందిగా ప్రస్తుతం మాత్రం మొదటి విడత మాఫీ చేసిన జాబితాలో కేవలం 704 మంది రైతులకుగాను రూ.3.72కోట్లు, రెండవ విడతలో 168 రైతులకు గాను రూ.1.97కోట్లు, మూడో విడతలో కేవలం 77 మంది రైతులకు గాను రూ.1.37 కోట్ల చొప్పున మొత్తం 949 మంది రైతులకు సుమారుగా రూ.7.04 నిధులు మాత్రమే రుణమాఫీ జాబితాలో చోటు దక్కింది. మరో 2040 మంది రైతులకు గాను సుమారుగా 35 కోట్ల పైచిలుకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది మాఫీ జాబితాలో చోటు దక్కని అనేకమంది రైతులు నిత్యం చందుపట్ల సహకార సంఘం చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షనలు చేస్తూనే ఉన్నా సరైన సమాధానం చెప్పకుండా బ్యాంకు నిర్వాహకులు సైతం చేతులెత్తేస్తున్నారు. ఇదేమిటనే కొంతమంది రైతులు నిలదీస్తే ప్రభుత్వం నుంచి 42 కోట్లు మాఫీ కావలసి ఉండగా కేవలం ఏడు కోట్ల నిధులు మాత్రమే రుణమాఫీ జాబితా కింద విడుదలయ్యాయని, అట్టి నిధులు ఏ రైతుకు ఎంత మాఫీ జరిగిందో రైతు వారిగా రైతులు అప్పుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని స్థానిక సీఈవో స్పష్టం చేస్తున్నారు. వాస్తవంగా మాఫీ అయిన రైతులకు నేటి వరకు ఏ ఒక్క రైతుకు తిరిగి పంట రుణాలు ఎందుకు ఇవ్వడం లేదంటే సరి అయిన సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు. విసిగి వేసారిన అన్నదాతలు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏకంగా సహకార సంఘాన్ని ముట్టడించి దిగ్బంధం చేయడంతో అసలు బండారం వెలుగులోకి వచ్చింది. వాస్తవంగా 150 కోట్ల టర్నవర్‌తో జిల్లాలోనే ఏ గ్రేడ్‌లో కొనసాగుతున్న ఏకైక సొసైటీ ఉందంటే అది చందుపట్ల సహకార సంఘమే. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుంచి నా బార్డ్ గైడ్లెన్స్ మేరకు రుణాలు పొంది తిరిగి రైతులకు పంట రుణాలిస్తుంటే అదే భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘం మాత్రం గత 50 ఏళ్లుగా భువనగిరి పట్టణ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుంచి రుణం పొందుతూ రైతులకు పంట రుణాలను పంపిణీ చేస్తుంది. ఇటీవల ఎస్బీహెచ్ నుంచి ఎస్బీఐగా మారడంతో తమ సహకార సంఘానికి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని స్థానిక సీఈవో బాహాటంగా పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వచ్చిన ఏడు కోట్ల మాఫీ రుణాలను రైతుల అప్పుల ఖాతాలో జమ చేసిన తిరిగి ఎందుకు పంట రుణాలు ఇవ్వడం లేదని స్థానిక సీఈవో ప్రశ్నించగా ఎస్బీహెచ్ నుంచి ఎస్బీఐగా మారడంతో బ్యాంకు నుంచి సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనందునే తిరిగి పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకు నిర్వాహకులు ఆసక్తి చూపడం లేదని, ఇదే విషయాన్ని పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవంగా ప్రభుత్వం పెట్టిన కొర్రీలతో అర్హత ఉన్న సగానిపైగా రైతులకు రుణమాఫీ కాకపోవడమే ఇందుకు నిదర్శనం. కాగా పంట రుణాలను ప్రభుత్వం మాపీ చేయడానికి నిర్ణయం తీసుకోవడంతో క్రాప్ లోన్స్ తీసుకున్న రైతులంతా ఎన్నో ఆశలు పెంచుకున్నారు. బ్యాంకు రుణం తీరినట్లు భావించారు. తీరా జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో కంగుతిన్నారు. బ్యాంకుల, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఈ సొసైటీ పరిధిలోని అన్నదాతలు పడుతున్న గోసలు అన్ని ఇన్ని కావు. ఇప్పటివరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రుణమాఫీ అయి తిరిగి పంట రుణాలు పొందని రైతులు ఉన్నా సహకార సంఘం ఉందంటే అది భువనగిరి మండలం చందుపట్ల సహకార సంఘమే. సోమవారం బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ రైతాంగం బ్యాంకును ముట్టడించడంతో 20 రోజుల్లోపు సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని, అందులో ఎటువంటి జాప్యం జరిగినా నేనే ముందుండి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని స్థానిక సహకార సంఘం చైర్మన్ నచ్చజెప్పడంతో అన్నదాతలు శాంతించారు. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని మరికొన్ని సహకార సంఘాల్లో సైతం రుణమాఫీ జాబితాలో చోటుదక్కక నిత్యం అనేకమంది రైతులు సహకార సంఘాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు విడుతలుగా సుమారు 67,049 మంది రైతులకు గాను రూ.538.89 కోట్లు రుణమాఫీ కింద రైతుల ఖాతాలో జమ అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నారు. అదే జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో సుమారుగా 16,709 రైతులకు సుమారుగా 10,350 లక్షలు రుణమాఫీలో మాఫీ కావలసి ఉండగా ప్రస్తుతం 6,167 మంది రైతులకు గాను 10,578 లక్షలు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ అయినట్లు సమాచారం. రుణమాఫీ జాబితాలో చోటు దక్కని రైతుల గోడును పరిష్కరించేందుకు స్పష్టమైన విధివిధానాలు లేకపోవడంతో తమ గోస ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో బక్కచిక్కిన బక్కరైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కాగా సర్వేలో భాగంగా కుటుంబసభ్యుల ఆధార్ నెంబర్‌లు, వారి వయస్సులు ఇతర వివరాలను సేకరించడంతో పాటు కుటుంబ పెద్దతో ఫోటో తియాల్సి ఉంది. వారి సెల్ఫీ ఫోటోలను రైతులు ఇచ్చిన అఫిడఫిట్‌లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. వివరాల సేకరణ ఎప్పుడు పూర్తి అవుతుందో, రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందో అంతు పట్టడం లేదనే నిరాశ నిస్పృహలో రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు గత ఐదేండ్ల కాలంలో కుటుంబ పెద్ద చనిపోయిన రైతు కుటుంబాలు చాలా ఉన్నాయి. వారికి రుణమాఫీ కాలేదని అనేక చోట్ల నుంచి ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. దీనికి సంబంధించిన ఫార్మెట్‌లో ఎలాంటి కాలమ్న్ లేదని బాదిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అదనపు మొత్తంపై మార్గదర్శకాలు ఎప్పుడు ..?

ప్రస్తుతం రూ.2లక్షల లోపు రుణం ఉన్న రైతులకే రుణమాఫీ వర్తింప జేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపై ఒక్క రూపాయి అదనంగా రుణం తీసుకుని ఉన్న మాఫీ వర్తింపజేయలేదు. రూ.2లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణం సొమ్మును రైతులు చెల్లించడానికే ప్రభుత్వం నుంచి రుణమాఫీ సొమ్ము జమ అవుతుందని అంటున్నారు. అయితే ఇందుకు వ్యవసాయ అధికారులు ఎలాంటి గ్యారెంటీ ఇవ్వడం లేదు. కొన్ని చోట్ల రైతులు ఇప్పటికే అదనపు మొత్తం చెల్లించి అధికారులను సంప్రదించారు. కానీ ఇప్పటి వరకు దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రాలేదని చెపుతున్న అధికారులు కనీసం అవి ఎప్పుడు వస్తాయో కూడా చెప్పలేని నిస్సాహయ స్థితిలో ఉండడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

# భారీ నష్టం

**మొదటి పేజీ తరువాయి**

ఆదుకోవాలని కేంద్ర బృందాలకు రైతుల వేడుకోన్నారు. నీట మునిగిన పొలాలు, ఇసుక మేట వేసిన పంటలు చూసారు, పూర్తి నివేదిక అందిస్తామన్నారు. ఖమ్మం నుంచి వచ్చిన అదికారుల బృందానికి గోండ్రియాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆహ్వానించారు. గోండ్రియాలలో వరద ముప్పుతో కూలిన గూటి పార్వతమ్మ గంటు గరతయ్య ఇండ్లని సామాగ్రి అంత కొట్టుకోనిపోయిన గౌరవరపు రవి ఇంట్లోకి వెళ్ళి చూసారు. అలాగే మండల ప్రాథమిక పాఠశాలను, ఉన్నత పాఠశాలలను అధికారుల బృందం పరిశీలించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ వేదజల్లాలని, యాంటీ లార్వా స్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో 15 రోజులలో 3 సార్లు డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే చేయాలని వైద్యాధికారులకు సూచించారు. తదుపరి తొగర్రాయి గ్రామంలో వరద ముప్పుతో తెగిన రోడ్డు, వంతెనను పరిశీలించారు. తెగిన రోడ్డు వంతెన వద్ద ఏర్పాటు చేసిన బాయ చిత్ర ప్రదర్శన ద్వారా జిల్లా కలెక్టర్ గ్రామంలో వరద వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారుల బృందానికి వివరించారు. అనంతరం వరద ముప్పుతో దెబ్బతిన్న నామాల సాయిలు ఇంటికి వెళ్ళి వారితో మాట్లాడినారు. అలాగే వరదతో ఇంట్లో సామాగ్రి అంత కొట్టుకోనిపోయిన వంగాల మమతతో మాట్లాడి నష్ట పరిహారం అందేలా చూస్తామని అన్నారు. అలాగే వరదతో కూలిన విద్యుత్ స్తంబాలపై, విద్యుత్ సరఫరా పై అధికారులు కేంద్ర అదికారుల బృందానికి వివరించారు. అనంతరం వరదతో మునిగిపోయిన పంటలు, కోతకు గురై ఇసుక మెటలు పెట్టిన పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు భారీ వర్షంతో వచ్చిన వరద వళ్ళ తమకి జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారులకు వివరించారు.

నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద యన్‌ఎస్‌పిఎడమ కాలువకు పడిన గండిని పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌లో 9 అడుగులు మేర నీరు ఎక్కువ రావటంతో అవి వెనక్కి వచ్చి గండి పడిందని కలెక్టర్ వివరించారు. వేగవంతంగా కాలువ లైనింగ్ పనులు, గండి పూడ్చటం త్వరగా పూర్తి చేసి ఆయకట్టుకి నీరు విడుదల చేయాలని కేంద్ర అధికారుల బృందం ఇరిగేషన్ అధికారులను ఆదేశించగా వారం రోజుల్లో గండి పూడ్చి నీరు విడుదల చేస్తామని కేంద్ర అధికారుల బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యానారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్ డిఈరఘు, తహసీల్దార్లు హిమ బిందు, వాజీద్ అలీ, సరిత, యంపిఓ పాండు రంగన్న, కార్యదర్శిలు వీర ప్రభాకర్, అభిలాష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 30, 31 సెప్టెంబర్ ఒకటిన మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసాయి. జిల్లాలో కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో భారీ వర్షాల ప్రభావం అధికంగా చేపిన సంగతి తెలిసిందే. రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వరద ప్రాంతాలను పరిశీలించి నష్టపరిహారము మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మోతె మండలం నామారంలో నిర్వహించి జరిగిన నష్టం అంచనాలను తీసుకున్నారు. ఎకరానికి 10,000 రూపాయలు నష్టపరిహారము అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వరదల్లో మృతుల కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయము అందిస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. వరదల్లో మృతుల కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయము అందిస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో వర్షాలు, వరదకు 14,120 ఎకరాల్లో వరి, 5,576 ఎకరాల్లో పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. విద్యుత్ శాఖకు భారీ నష్టం జరిగినట్లు అంచనా వేశారు. జిల్లాస్థాయిలో అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే కూడా చేపట్టారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి అధికారులు సర్వే చేపట్టి జరిగిన నష్టం పై అంచనాలను ప్రభుత్వానికి పంపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాశారు. వరద బాధితులను ఆదుకునేందుకు నిధులు మంజూరు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లాకు కేంద్ర బృందాలు చేరుకొని క్షేత్రస్థాయిలో గురువారము పరిశీలించారు. ఖమ్మం జిల్లా నుంచి కేంద్ర బృందాలు సూర్యాపేట జిల్లాకు చేరుకున్నాయి. కోదాడ నియోజకవర్గంలో కాగిత రామచంద్రపురం, గొండ్రియాల, కోదాడ పట్టణం, కూచిపూడి, చిలుకూరు మండలం నారాయణపురం, మఠంపల్లి మండలం చౌటపల్లి, మట్టపల్లి గ్రామాలను కేంద్ర బృందం సందర్శించింది. రెండో బృందం కోదాడ, తొగర్రాయి, కూచిపూడి, హుజూర్‌నగర్, చిలుకూరు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో పర్యటించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. కేంద్ర బృందం వస్తున్న విషయం తెలుసుకున్న వరద బాధితులు అక్కడికి చేరుకొని జరిగిన నష్టాన్ని వివరించారు. వరదల సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేశారు. ఆదుకోవాలని కోరారు. వరద బాధితుల బాధలను తెలుసుకున్న కేంద్ర బృందం అధికారులు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు.



# దొంగ అరెస్ట్... సొత్తు స్వాదీనం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:*

గత రెండు నెలల క్రితం ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసులో దొంగతను నిడమనూరు పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా హాలియా పోలీస్ స్టేషన్లఓ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మిర్యాల గూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు వివరాలను తెలియజేశారు. నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ అతని కుటుంబ సభ్యులు సెప్టెంబర్ 17న రుద్రారం గ్రామంలో జరిగే ఫీర్ల పండుగకు వెళ్లారు. అదే గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ నబీ అనే వ్యక్తి తాగుడుకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి సుతార్ పని చేస్తున్నాడు. అతని జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో అదే గ్రామానికి చెందిన ఉస్మాన్ కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లిన విషయం తెలుసుకొని అదే రోజు రాత్రి 8 గంటలకు ఇంటి తలుపులు పగలకొట్టి ఇంటిలో ఉన్న రూ. 73 వేల నగదు, 12 తులాల బంగారం అభరణాలను, 15 తులాల వెండి కాళ్ల పట్టిలను చోరీ చేశాడు. వెంటనే నబీ బైక్‌పై రుద్రారం గ్రామంలో జరిగే పీర్ల పండుగలో ఎవరికి అనుమానం రాకుండా పాల్గొన్నాడు. అనంతరం నబి అక్కడి నుంచి హైదరాబాద్ పారపోయాడు. బాదితుడు ఉస్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు



నిడమనూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నల్లగొండ సీసీఎస్ సీఐ జీతేందర్‌రెడ్డి, నిడమనూరు పోలీసులు కలిసి దర్యాప్తులో భాగంగా దొంగను అరెస్ట్ చేశారు. దీంతో అతని వద్ద ఉన్న బంగారంలో రెండు తులాలు అమ్మగా, మిగిలిన 10 తులాల బంగారం, 15 తులాల వెండీ పట్టిలను, బైక్, సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకున్నారు. గురువారం నిడమనూరు కోర్ట్‌లో రిమాండ్ చేశారు. కేసును చేదించిన హాలియా సీఐ జనార్దన్, ఎస్.ఐ. గోపాలరావు, నల్లగొండ సీసీఎస్ సీఐ జీతేందర్‌రెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్, గిరి, పుష్పగిరి, వహీద్‌పాషా, ఇమ్రాన్, శ్రావణ్, శేఖర్‌లను ఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐలు జనార్దన్, జీతేందర్‌రెడ్డి, ఎస్.ఐ.లు సతీష్‌రెడ్డి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ చేయడం పట్ల హర్షం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



చేనేత రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. రాష్ట్రంలో చేనేత కార ఇమకులకు రూ.30 కోట్ల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యరకమంలో మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, గుర్రం నర్సింహా, గోశిక నర్సింహా, మిర్యాల గోవర్ధన్, గడ్డం జయశంకర్, జెల్లా వెంకటేశం, బడుగు అంజయ్య, కర్నాటి శ్రీశైలం, గోశిక వినయ్, గోశిక నర్సింహా, గంజి దాసు, కర్నాటి జనార్ధన్, ప్రభాకర్, రఘు, వెంకటేశం, మొగుదాల రమేష్, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహా తదితరులునాన్నరు.

## డి.నాగారం మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ మాజీ సర్పంచు బూడిద లక్ష్మమ్మ మూడో వర్ధంతి సందర్భంగా గురువారం గ్రామంలో ఆమె కమారులు బూడిద యుగేందర్‌రెడ్డి, బూడిద దేవేందర్‌రెడ్డి, బూడిద నరేందర్ రెడ్డిల సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైద్రాబాద్, ఎల్‌బినగర్ బ్రాంచ్, ఎంఎం క్యాన్సర్ హాస్పిత్రికి చెందిన వైద్యులు పలువురికి వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా॥నరేందర్‌రెడ్డి, డా॥స్వామి, డా॥అనిల్, డా॥బి.శశిదర్‌రెడ్డి, వియరావు, ఐలయ్య, మహాదేవ్, టివి. శ్రీను, డా॥రవీందర్, మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, మహేందర్, విజయ్ తదితరులున్నారు.

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** అమెరికా పర్యనటలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దేశ ప్రతిష్టను కించపరిచేలా దేశ సంస్కృతి, సంప్రదాయాలను విమరి ్శంచడం హేమమైన చర్య అని పలువురు బిజెపి నాయకులు ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యాఖ్యానించడంను నిరసిస్తూ బిజెపి పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించి రాహుల్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిలుకని మల్లేశంల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దూడల భిక్షం, బత్తుల జంగయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, అశోక్, బుచ్చయ్య, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, మన్నె ప్రతాప్‌రెడ్డి, భాస్కర్, శివప్రసాద్, లక్ష్మణ్, కృష్ణ, సత్తిరెడ్డి, కొండల్, నర్సిరెడ్డి తదిరతలున్నారు.

## సీతారాం ఏచూరికి ఘన జోహార్లు

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ, మండల కమిటీ పక్షాన గురువారం విప్లవ జోహార్లు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిసా ్తమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా తెలిపారు. సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సిపిఎం అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, హరికిషన్ సింగ్ సుర్జిత్ పర్యవేక్షణలో దేశం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాల్లో గుర్తింపు పొందిన మహోన్నత నేత ఏచూరీ అన్నారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, వల్లదాస్ హరిక్రిష్ణ, మంద కిరణ్‌కుమార్, మునావత్ అశోక్, పబ్బతి యాదగిరి, బావ, మల్లేశం, బాలయ్య, పురుషోత్తం, కృష్ణ తదితరులున్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌లో వైద్య శిబిరం

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని మాధవరెడ్డి నగర్ కాలనీ అంగన్‌వాడి సెంటర్‌లో పిహెచ్‌సి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది ఎస్ఎస్ ఎప్పి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సదర్భంగా పిల్లల ఎదుగు దల, ఆకలి పరీక్షలను నిర్వహించారు. పిల్లల ఆరోగ్యంపై పలు సూచ నలు చేశారు. ఎపిడిహెచ్ఓ డా॥మనోహర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో డా॥శ్రావణ్, రమాదేవీలు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం పిహెచ్‌సిని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి విజయ, ఫియేల్, ఆశా వర్కర్లు సునిత, అనుష, వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

## రూ.20,516లకు గణేష్ లడ్డు దక్కించుకున్న అందుగుల వెంకటేష్ దంపతులు

**కొండమల్లేపల్లి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్థానిక ఎస్ కాలనీలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని ముందు ఉంచిన లడ్డు ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. కాలనీకి చెందిన అందుగుల వెంకటేష్ –



పూజ దంపతులు రూ. 20,516లకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం విగ్రహాన్ని వైభవంగా ఊరేగించి నిమజ్జనం కోసం శ్రీశైలంకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, వస్కుల శ్రీను, తిరుపతయ్య, బాలకృష్ణ, ప్రవీణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# 20 క్వింటాళ్ళ పి.డి.ఎస్ బియ్యం పట్టివేత

*రామన్నపేట, సెప్టెంబరు12 ప్రభాతవార్త*

మండలంలోని దుబ్బాక సమీపంలో గురువారం 20 క్వింటాళ్ళ పి.డి.ఎస్ బియ్యం మహేంద్ర సుప్రో నెం. టి.ఎస్ 08యూ.జి 6710 గల వాహనంలో తరలిస్తుండగా సమాచరం ప్రకారం సివిల్ సప్లై డి.టి బాలమణి తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం పూర్తి వివరాలు సేకరించి పోలీసులకు



ఫిర్యాదు చేయగా భాద్యులైన జట్రోతు శ్రీకాంత్, కుంసోడు నాగులులను బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

దామరచర్ల మండలకేంద్రం శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వాడపల్లి గ్రామానికి చెందిన చల్లా రవిశంకర్(35) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. వాడపల్లిలోని గాంధీనగర్‌కు చెందిన మృతుడు రవిశంకర్ దామరచర్లలో వ్యక్తి గత పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా జాన్‌పహాడ్ ఎక్స్ రోడ్డు దాటగానే ద్విచక్రవాహనంఅదుపు తప్పి



సమీపంలో నిలిచి ఉంచిన లారీని బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మౌనిక, 9ఏళ్ల కుమారుడు దేవ మనోహర్, అరేళ్ల కుమార్తె యోగిత ఉన్నారు. కాలనీలో వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఉండగా ఈ విషాద ఘటన చోటు చేసుకోవడంతో బంధుమిత్రులతో పాటు కాలనీ అంతా విషాదఛాయలు అలుముకున్నాయి. భార్యమౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## ప్రదానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

*తిరుమలగిరి 12 ప్రభాతవార్త*



తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలల ప్రదానోపాధ్యాయులకు యు-డైస్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య మాట్లాడుతూ యు-డైస్‌పై విద్యార్థుల ప్రగతి నమోదు, ఉపాధ్యాయుల ప్రగతి నమోదు పాఠశాలలో మౌలిక వసతుల రూపకల్పనకై బడ్జెట్ రూపొందించుటకై యు-డైస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దామెర శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, జి.అశోక్, గెజిటెడ్ ప్రదానోపాధ్యాయులు పద్మావతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు, మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలల పాఠశాల ప్రదానోపాధ్యాయులు, సిఆర్‌పిలు. ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ
వార్త



# గండ్లను పరిశీలించిన కేంద్ర బృందం

-నష్టపరిహారం ఇప్పించాలని రైతుల వినతి

**నడిగూడెం,సెప్టెంబర్12,ప్రభాతవార్త** :మండలంలోని కాగిత రామ చంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు పోట్లు గండ్లు పడి వరి పొలాలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర బృందం సభ్యులు గురువారం గండి పడిన ప్రదేశాలను మునిగిపోయిన వరి పొలాలను పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌లో 9 అడుగుల మేర నీరు ఎక్కువ రావడంతో అవి వెనక్కి వచ్చి గండ్లు పడినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కేంద్ర బృందం సభ్యులకు వివరించారు. వేగవంతంగా కాల్వ లైనింగ్ పనులు, గండ్లు పూడ్చడం, పూర్తి చేసి ఆయు కట్టుకు నీరు విడుదల చేయాలని కేంద్ర అధికారుల బృందం ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో గండ్లు పూడ్చి నీరు విడుదల చేస్తామని ఎన్ఎస్పీ అధికారులు కేంద్ర అధికారుల బృందానికి తెలిపారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతులు కేంద్ర బృందం సభ్యులను కోరారు. నివేదికను ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. పూర్తి వివరాలను రైతులు, అధికారుల నుంచి



రాబట్టారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారుల బృందం కల్నల్ కేత్‌సింగ్, మహేష్‌కుమార్, శాంతినాథ్, శివప్ప, రహదారుల మంత్రిత్వ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కుష్వాహా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో డిపార్టుమెంట్ ఆఫ్ స్పెస్ డా.శశివర్ధన్‌రెడ్డి, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఎస్సై అజయ్‌కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విముక్తి

**కోదాడ ప్రభాతవార్త:**



తెలంగాణ 76వ వార్షికోత్స వాల సందర్భంగా కోదాడలో భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్స వాల జాతను కొమరబండ వై జంక్షన్ నుండి స్వాగతం పలికి బైక్ ర్యాలీను తమ్మర బండ పాలెం కంతం రాఘవయ్య స్థూపం వరకు నిర్వహించడం జరిగింది. అనంతరం రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చరిత్రని కొన్ని పార్టీలు వక్రీకరించి వారికి అనుకూలంగా మార్చుకున్నాయి, కానీ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ విముక్త పోరాటమే నిజమైన పోరాటమని, వేలాదిమంది అసువులు బాసి సాధించుకున్న తెలంగాణలో అవినీతి రాజ్యమేలుతుందని, అన్యాయానికి పెద్ద పీట వేస్తున్నారని ఆయన ఆరోపించారు. భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి త్యాగాలను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, ఎల్లావుల రాములు, దేవర మల్లేశ్వరి, పట్టణ మండల నాయకులు పోతురాజు సత్యనారాయణ, బొల్లు ప్రసాద్, మాతంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పోటీలకు దరఖాస్తులు

**నడిగూడెం,సెప్టెంబర్12,ప్రభాతవార్త :**

విద్యార్థులకు ఇందన వనరులపై అవగాహన పెంపొందించేందుకు వాటి పరిరక్షణలో భాగంగా రెడ్కో సంస్థ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చింది. కేంద్ర, విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనేందుకు గాను అక్టోబర్ 20 లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఏ.బీ గ్రూపులుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఏ గ్రూప్‌లో 5,6,7 తరగతుల విద్యార్థులు, బీ.గ్రూప్‌లో 8,9,10 తరగతుల విద్యార్థులు ఉంటారు. విద్యార్థులు పెయింటింగ్స్, ఏ ఫోర్‌పేపర్‌లో వేయాల్సి ఉంటుంది. అక్టోబర్ చివరి వారంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారు. నవంబర్ 14న రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయి. విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.40వేలు అందజేస్తారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికి రూ.2వేల నగదుతో పాటు ప్రశంసాపత్రాలు కూడా అందజేస్తారు. డిశంబర్ 14న ఇంధన వనరుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.1లక్ష, ద్వితీయ బహుమతి రూ.50వేలు, తృతీయ బహుమతి రూ.30వేలు అందజేస్తారు. ల్యాప్‌టాప్ కూడా ఇస్తారు. టాప్ 10 వరకు నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.15వేల నగదు, ప్రశంసాపత్రం, ట్యాబ్‌లను అందజేస్తారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రెడ్కో సంస్థ అధికారులు కోరుతున్నారు.

## సీపీయం నాయకుల సంతాపం

**నడిగూడెం,సెప్టెంబర్12,ప్రభాతవార్త :**

సీపీయం ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతిచెందడం పట్ల మండల సీపీయం నాయకులు సంతాపం ప్రకటించారు. రామాపురం గ్రామంలో గురువారం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పార్టీకు తీరని లోటని అన్నారు. దేశంలో సీపీయం పార్టీ పటిష్టతకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వేముల వీరాంజనేయులు, మోహన్‌రావు, వీరబాబు, అప్పారావు, వీరయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం

**కోదాడ ప్రభాతవార్త:**



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని గాయత్రి హాస్పిటల్ నందు త్రిపురవరం గ్రామానికి చెందిన తెల్లాకుల లక్ష్మమ్మకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో స్వర్ణ భారతి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ రక్తదాతగా నిలిచి 33వ సారి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్‌ల బదిలీలు చేపట్టాలి

**నడిగూడెం,సెప్టెంబర్12,ప్రభాతవార్త :**



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతికుమార్ కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. గత సంవత్సరం మోడల్ స్కూల్స్ టీచర్‌ల బదిలీల నిమిత్తం షెడ్యూల్ విడుదల చేసినప్పటికి కొంతమంది టీచర్‌లు హై కోర్టుకు వెళ్ళడంతో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసు క్లియర్ అయినందున బదిలీలు చేపట్టాలని కోరారు. 12 సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో మోడల్ స్కూల్స్ టీచర్‌లు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బదిలీలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. 12 సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనుకున్న ప్రాంతాలకు వెళ్ళాలనుకుంటే బదిలీలు చేయకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు.

## డీజేలకు అనుమతి లేదు

**మునగాల ప్రభాతవార్త:**



నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని కోరారు. మద్యం సేవించి డీజేలు ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిమజ్జన వేడుకలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. ఎలాంటి అల్లరిలైనా కమిటీ వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునే విధంగా గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్లు రవికుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

**మునగాల ప్రభాతవార్త:**



సీపీఐ ఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీ ప్రజా సంఘాలకు తీరనిలోటని సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, జాన్ వెస్లీ అన్నారు. గురువారం అమరవీరులు స్మారక భవనంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగు పెట్టారని తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికి స్ఫూర్తి దాయకమన్నారు. ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, స్వరాజ్యం, సైదా, వీరబోయిన వెంకన్న, బుర్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

అకాల వర్షం వరదల వల్ల నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎకరాకు రూ.10వేలు అర్హులైన రైతులకు అందుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర బృందంతో పాటు నడిగూడెం, అనంతగిరి, కోదాడ మండలాల్లో పర్యటించిన అనంతరం ఆయన నడిగూడెంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో ఇమామ్, ఇంచార్జ్ వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణాధికారులు నిమ్మ పిచ్చయ్య, ఉప్పయ్య, రేణుక, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అనుమతుల్లేకుండా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటోలను చిట్యాల పోలీసులు పట్టుకున్న ఘటన చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ నకిరేకంటి ధర్మ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పేరేపల్లి గ్రామ శివారులో రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామశివారులో పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఆటో రావడంతో దానిని ఆపారు. ఆటోలో బస్తాలుండగా అందులో ఏమున్నాయని ఆటోలో ఉన్నవారిని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. పూర్తిగా విచారించగా రేషన్ బియ్యం తరలిస్తున్నానని చెప్పడంతో బస్తాలను పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పాచర్లబోడు తండాకు చెందిన ధరావత్ తరుణ్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బియ్యంను కొనుగోలు చేసి విక్రయిస్తుంటాడని మహీంద్ర వాహనంలో సుమారు 7 క్వింటాళ్ళరేషన్ బియ్యం రవాణా చేస్తున్నట్లుగా నిర్ధారణ జరిగింది. అదే గ్రామంలో మరో ఆటోను పోలీసులు ఆపి తనిఖీలు చేయగా అందులో కూడాబస్తాలు ఉన్నాయి. పెద్దవూర మండలం యెనిమిడి తండాకు చెందని డ్రైవర్ రమావత్ శంకర్‌ను ప్రశ్నించగా చుట్టుప్రక్కల గ్రామాల్లోని నివాసాల్లో రేషన్ బియ్యంను కొనుగోలు చేసి తరలిస్తున్నానని ఒప్పుకున్నాడు. ఇందులో సుమారు మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. రెండు వాహనాల్లో మొత్తం 10 క్వింటాళ్ళ రేషన్ బియ్యంను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

*నాగార్జునసాగర్ 12 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ హ్యాండ్ పోటీలకు పాఠశాలకు చెందిన అశోక్ అనిల్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 9వ తేదిన నకిరేకల్ మండలం మంగల్పల్లి వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలు ఎంపిక పోటీల్లో వీరు రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 14, 15, 16 తేదిలలో వరంగల్‌లో నిర్వహించు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చెందిన పిడి అరుణ, పిఈటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించి... విజయాలివ్వు విఘ్నేశా!

తెలంగాణ కాలనీలో శాస్త్రోక్తంగా గణపతి హోమం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గజాననుడిని ప్రజలు భక్తితో కొలుస్తున్నారు. వినాయక ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ కాలనీలో సర్వాంగ సుందరంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడి విగ్రహానికి ఆరో రోజైన గురువారం నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో పూజలు, గణపతి హోమం కార్యక్రమాన్ని అర్చకుడు జయంత్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని, వరద బాధితులకు విఘ్నాలు తొలగి విజయాలను ఇవ్వాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

గణేష్ ఉత్సవాల్లో ఎస్ఐ నన్నెపంగ శ్రీను



**కట్టంగూర్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త** దైవచింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలో ట్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన గణేషుని విగ్రహం వద్ద అయితగోని సొల్యూషన్స్ సిఈఓ అయితగోని శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీను గణేషుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ఎస్ఐను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనిస్తూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో ముక్కాముల శేఖర్, యర్కల లక్ష్మీ నారాయణ, మాదగోని సురేందర్‌గౌడ్, పెద్ది శివకాంత్‌గౌడ్, బొడ్డుపల్లి నవీణ్, ఐతగోని యశ్వంత్‌గౌడ్, మణ్ణెం సాయిచరణ్, బొడ్డుపల్లి శివసాయి, అంతటి శివ, భాషపాక శివ, పొడిచేటి దుర్గాప్రసాద్, ముక్కాముల రాకేష్, యర్కల విక్రమ్, దోరెపల్లి లవణ్, ముప్పిడి లవకుమార్, అలుగుబెల్లి వంశీరెడ్డి, సెల్వం వీరప్పణ్, వీరమల్ల సంజయ్, కటికం శివ, చెరుకు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

సమీక్షా సమావేశంలో ఎస్ఐ,ఎంపిడిఓ



**కట్టంగూర్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త** గణేష్ నిమజ్జనానికి మండలంలోని ఆయా గ్రామాల్లో గల పంచాయతీ కార్యదర్శులు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావులు సూచించారు. ఈమేరకు గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిమజ్జనానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై వివరించారు. అదేవిధంగా ఓటర్ల జాబితా,వార్డులపై ఆయా గ్రామాల కార్యదర్శులకు ఎంపిడిఓ పలు సలహాలు, సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జయసుద, సైదిరెడ్డి, వడ్లకొండ అశోక్‌గౌడ్, పెద్దయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

*కట్టంగూర్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అన్ని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అన్న ప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళ మండపాల వద్ద మహిళలు,చిన్నారులు కోలాటాలు వేస్తున్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని శాలివాహన బజారులో కృష్ణార్జున యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేషుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన అశోక్ శిరీష దంపతులు, మణితేజ, సాత్విక, సుంకరబోయిన పరమేష్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన చర్చి పాస్టర్ పోతుల ఏసుదాసు ఫిర్యాదు మేరకు తనపై దాడికి పాల్పడిన వ్యక్తిని నార్కట్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 1వ తేదీన రాత్రి సమయంలో నార్కట్‌పల్లి బస్టాండ్ వద్ద ఉన్న పాస్టర్ ఏసుదాసును అక్కెనపల్లికి చెందిన మిడిదొడ్డి నాగరాజు చిట్యాల వరకు లిఫ్ట్ ఇస్తానని నమ్మించి తన కారులో ఎక్కించుకున్నాడు.కొద్ది దూరం వెళ్ళాక తాగిన మైకం లో పాస్టర్‌తో గోడవపడి కొట్టి గాయపరిచాడు, దీనిపై ఆయన నార్కట్‌పల్లి పోటీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పరారీలో ఉన్న నాగరాజును బుధవారం పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## స్పష్టత లేని ఉత్తర్వులతో అయోమయంలో బాధితుడు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

దేవుడు వరమిచ్చినా కరుణించని పూజారి అన్న చందాన తనకు జవనోపాధి కల్పించాలంటూ ప్రజావాని కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్న మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన నిరుపేద అయిన గిన్నెల మధుభూషణ్ దరఖాస్తుపై సానుకూలంగా స్పందిస్తూ జిల్లా కలెక్టర్ ఎండార్స్‌మెంటుతో వెటర్నరీశాఖలో ఓట్ సోర్సింగ్‌లో వికలాంగుల పోస్టును కేటాయించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు సంబంధిత శాఖ జెడి ఏజెన్సీ ద్వారా నియామకం జరుగుతుందని, ఏజెన్సీని సంప్రదించాలని లేఖ పంపినప్పటికీ అందులో సంబంధిత ఏజెన్సీ పేరు ఇవ్వకపోవడంతో తాను ఎంచేయాలో తోచని స్థితిలో ఉన్నానని , తనకు సరైన సమాచారం అందించి జీవనోపాధి కల్పించాలని కోరుతున్నాడు సదరు బాధితుడు.మరి అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి..

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం ..

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని అటువంటి ప్రమాదకరమైన వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుని చికిత్సలేని వ్యాధి బారిన పడకుండా ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వై.ఆర్.జి.కె.లింకు వర్కర్ స్కీం సంస్థ డిఆర్‌పి భిక్షమయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు.గురువారం మండలం లోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లోని 8,9,0 వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఎయిడ్స్ అనేది అక్రమ సంబంధాల వల్ల, రోగగ్రస్తుడి నుండి రక్తమార్పిడి వల్ల, కలుషిత, సూదుల వల్ల, వ్యాధి గ్రస్త తల్లి నుండి బిడ్డలకు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కేవలం పరీక్షల్లో మాత్రమే తెలుస్తుంది కావున ప్రతీ ఒక్కరు నిరీణత సమయాలలో రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్య పరిచే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, వై.ఆర్.జి.లింక్ వర్కర్ వేముల సైదులు, ఎం.యల్,హెచ్.పి.నవ్య, ఉపాధ్యాయులు జి.సుజాత, ఏ.శ్రీనివాస్, సి.హెచ్.ప్రకాష్ మరయు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చమ్మ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మండలంలోని దాసరిగూడెం గ్రామానికి చెందిన పోలగోని బుచ్చమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఆయన వెంట మాజి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు, వేముల సత్తయ్య, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జిల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కరించాలి

...జెర్రిపోతుల ధనుంజయగౌడ్

కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చండూరు,12సెప్టెంబర్,ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ వర్కర్స్,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కారానికి దశలవారి ఆంధోళన పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ పిలుపునిచ్చారు.గురువారం చండూరు మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటి సమావేశం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ,పరిశ్రమలలో వివిద రకాల పేర్లతో అనేక రూపాలలో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. చట్ట బద్ధంగా కనీస వేతనాలు,ఇతర సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. పార్ట్టైం, కాంట్రాక్ట్, ట్రైనీషిప్ తదిత కొత్త పేర్లతో పరిశ్రమలలో నియామకాలు చేసుకుంటున్నారని,వీరికి తక్కువ వేతనాలు,పిఎఫ్,గ్రాట్యుటీ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంలేదని,ఉద్యోగ భద్రత లేకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు.వివిద పేర్లతో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి సర్వే చేయాలని సిఐటియు అఖిల భారత




కమిటి నిర్ణయించిందని,ఈ నెల 16 వరకు సంతకాల సేకరణ,20 నుండి 26 వరకు అధికారులకు వినతి పత్రాలు,కరపత్రాల పంపిణి ,సదస్సులు,28న కలెక్టరేట్ముందు మహాధర్నా ,30 చలో హైద్రాబాద్ లేబర్ కమీషన్ కార్యాలయం ముందు ధర్నా జరుగుందని అన్నారు.ఈ కార్యక్రమాల జయప్రదం కోసం కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పున్న వేదవతి,కె.శివలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం

**చండూరు రూరల్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**



చండూరు మండలం పడమటితాళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కోటయ్యగూడెం అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషకాహారంతో ఆరోగ్య వంతమైన జీవితం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.సుజాత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి పోషకా హారం ఎంతగానో దోహదపడుతుందని ,ఎక్కువగా మహిళలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురవుతున్నారని, నివారణకు హిమోగ్లోబిన్ ,రక్తశుద్ధి కోసం ఐరన్ మాత్రలు ఉపయోగించుకోవాలన్నారు. అందుబాటు ధరలో లభించే కూరగాయలు,తృణ ధాన్యాలతో తక్కువ ఖర్చుతో తయారయ్యే ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలని అన్నారు. చిరుధాన్యాలలో ఎక్కువ పోషకాలు లభిస్తాయని, అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలా మృతంలో విలువైన పోషకాలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఏ.లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు వి.సునీత, ఎన్.మౌనిక, ఆయా నర్సమ్మ,ఆశావర్కర్లు భవాని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చండూరు,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలోగల అయ్యప్ప నగర్లో గణపతి స్వామివారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవరోజు గురువారం పూజా కార్య క్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.అయ్యప్పస్వామి గుడిలో గణపతి పూజలో పన్నాల లింగయ్య యాదవ్,విజయలక్ష్మి దంపతులు,పెండెం శంకర్ సాగర్ సునీత దంపతులు పాల్గొని వినాయకునికి పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పంతులు చెరుపల్లి ప్రవీణ్శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, అయ్యప్ప కాలనీ చైర్మన్ నలపరాజు సతీష్,బోయపల్లి హనుమంతుగౌడ్,సరికొండ వెంకన్న గౌడ్,భీమనపల్లి శేఖర్గౌడ్, బుచ్చాల ప్రవీణ్గౌడ్,భూతరాజు దశరథ, గురుజాల ధనయ్య,కారింగు ఆంజనేయులు గౌడ్,కొయ్యూరు అనిల్గౌడ్,పన్నాల శ్యామ్, మహిళలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విషజ్వరాల బారినుండి ప్రజలను రక్షించాలి

..కంబాలపల్లి ఆనంద్

**చింతపల్లి,12సెప్టెంబర్,ప్రభాతవార్త:** విషజ్వరాల బారినుండి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్ల ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని విరాట్ కాలనీ సిపిఎం శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో విషజ్వరాలు ప్రబలుతున్నా వాటి నివారణకు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు.రెండు నెలలుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్,చికున్గున్యా, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అన్నారు.ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ,విష జ్వరాలు, అంటువ్యాధుల బారినుండి ప్రజారోగ్యం కోసం అన్ని గ్రామాల్లో పారిశుధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.పిహెచ్సి సెంటర్లలో 24గంటల వైద్యం అందేలా చూడాలన్నారు.అన్ని గ్రామాల్లో




వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. శాఖ మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. విరాట్ కాలనీ గ్రామశాఖ కార్యదర్శిగా పోలోజి బ్రహ్మం, కమిటి సభ్యులు మోహన్,భిక్షమాచారి, శ్రీనివాస్చారి, రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుదుగుండ్ల రాములు, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

..మున్సిపల్ చైర్మన్ ,మాజి ఎంపిపి చంద్రకళ వెంకన్న



**చండూరు రూరల్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామానికి చెందిన బిఎస్పీ కార్యకర్త పోలె రమా శంకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ చైర్మన్ ,మాజి ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న గురువారం రమాశంకర్ భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిగించి, తక్షణ సహాయంగా 10వేల రూపా యలను అందించారు.వారి వెంట ఎస్ఎఫ్సి మాజి చైర్మన్ బొబ్బిలి శ్రీనివాస్రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు సతీష్, గోపిడి వెంకట్రెడ్డి, పాలకూరి రాములు, మాజి ఎంపిటిసి సీతయ్య, యాదయ్య, మాజి సర్పంచ్ బొడ్డు వెంకన్న,కురపాటి సుదర్శన్,ఇరిగి గురునాథ్, నల్లగంటి రమేష్,శంకర్, తదితరులు ఉన్నారు.

# సత్తయ్య మృతి సిపిఐకి తీరని లోటు

..ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**సిపిఐ నాయకులు గండికోట సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని మును గోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో గురు వారం సత్తయ్య మృతదేహానికి యాదగిరిరావు, సిపిఐ మండల కమిటి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. యాదగిరిరావు మాట్లాడుతూ సత్తయ్య చిన్నతనం నుండి వామపక్ష భావజాలానికి లోనై కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. నాటి నుండి ఎన్నో ప్రజా పోరాటాలలో పాల్గొని పేద ప్రజల కోసం మాజి ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు ఆధ్వర్యంలో ఉధ్య మాలు నిర్వహించారన్నారు. సత్తయ్య సతీమణి ఘడియ గౌరారం గ్రామానికి సర్పంచ్గా సేవలందించారన్నారు. ఎన్నో ఇబ్బందులకు గురైనా మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టు పార్టీలోనే ఉండి తన తుది శ్వాసవరకు ఎర్ర జెండా పక్షాన నిలిచారని అన్నారు. సత్తయ్య భౌతికంగా మన ముందు లేక పోయినా ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య ,సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, కంబాలపల్లి లక్ష్మయ్య, వరికుప్పల రామకృష్ణ,నరసింహ, మల్లేష్, వెంకటయ్య, కిష్టఫర్, సత్తయ్య, సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

**నార్కట్పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవా లయంలో గౌడ కులసంఘం భవన అధ్యక్షుడు కమ్మంపాటి వెంకటయ్య పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు చెర్వుగట్టు గౌడ సంఘం సభ్యులు మరియు స్థానిక నాయకులు.రామలింగేశ్వర స్వామి కృపతో గౌడ సంఘం భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.

# కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చండూరు రూరల్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండలంలోని కొండాపురం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం గణేష్ విగ్రహం వద్ద బరిగల శ్రీనివాస్ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ అన్నారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలోని రెండు, నాలుగో వార్డుల పరిధిలోని పాతబస్తీ కాలనీలో, తాళ్ళవెల్లంల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన విఘ్నేశ్వరుడిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని, గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. చిన్నకాపర్తిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, నాయకులు నందిపాటి మహేష్, చుక్క గణేష్, మామిడి నగేష్ గౌడ్, దేశపాక శ్రవణ్, చొల్లేటి సాయిరాం, మామిళ్ళ దానయ్య, కట్టెల లింగస్వామి, బొజ్జ శంకర్, ఎర్ర



వెంకటేష్, కొతనత నాగరాజు, బోయపల్లి వెంకన్న, వరికుప్పల ఎల్లయ్య, చిలువేరు మల్లికార్జున్‌బాబు, నరేష్, తాళ్ళవెల్లంలో నాయకులు బీజోగు చంద్రమౌళి, నకిరేకంటి అంజయ్య, గోపగోని వెంకన్న, నకిరేకంటి రాములు, జోగు లింగస్వామి, మలిగ చంద్రయ్య, కొమనపల్లి శంకరయ్య, పందుల శ్రీను, దొడ్డిశ్యామ్, బాలయ్య, జోగు రామ్‌చరణ్‌తేజ, పందుల జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్య నిమజ్జనం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వినాయక చవితిని పురస్కరించుకొని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని రెండు, నాలుగో వార్డుల పరిధిలోని పాతబస్తీ కాలనీలో, ఏడో వార్డులోని వినాయక కాలనీలో ఐదు రోజులుగా మండపంలో కొలువుదీరిన గణనాథులను భక్తులు గురువారం నిమజ్జనం చేశారు. అందంగా అలంకరించిన వాహనంలో విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ఉంచి మహిళలు కోలాటం, చిన్నారులు, యువకుల డిజె నృత్యాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సమీప చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు ఆయా కాలనీలోని వినాయకుల చేతిలోని లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఈవేలం పాటలో చిలివేలు అంజయ్య రూ. 20వేల 500, మామిడి శంకరయ్యలు రూ. 20వేల 116లకు పాడి దక్కించుకున్నారు. అనంతరం నిర్వాహకులు వారికి లడ్డూను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బోయపల్లి వెంకన్న గౌడ్, రుద్రారపు లక్ష్మయ్య, బోయపల్లి పెద్ద వెంకన్న, బోయపల్లి ప్రణయ్, బోగ మహేష్, చిలివేరు





పరమేష్, మల్లికార్జున్, చిలివేరు కృష్ణ, రుద్రారపు వెంకన్న, గురిజ మల్లేష్, మామిడి శంకర్, లింగస్వామి, అభిలాష్, చిలివేరు నరేష్, మామిళ్ళ స్వామి, దినేష్, శివసాయి, శివకుమార్, మెట్టు హర్షవర్ధన్, ఆనంది, విన్ని, క్షితిక్ష, కావ్య, పవిత్ర, ప్రణవి, ప్రతీక్, సంకీర్త్, ధీరజ్, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు మామిడి శంకరయ్య, మామిడి లక్ష్మినారాయణ, మామిడి నగేష్, బొమ్మగాని సత్తయ్య, కొత్త మల్లేష్, ఏడ్ల శ్రీశైలం, ఆడెపు శ్రీను, ఈరమళ్ల మహేందర్, భయ్య నర్సింహ, మెట్టు లింగస్వామి,మెట్టు అశోక్, మామిడి ప్రభాకర్, ఈరమళ్ళ శివ, మెట్టు నరేందర్, కిరణ్, లోడె రామకృష్ణ, లోడె రమేష్, మెట్టు మధు, బొమ్మగోని శివకుమార్, మామిడి దినేష్, రవితేజ, అన్నెపు కార్తీక్ ఈరుమల్ల మనోజ్, మెట్టు శంకర్, మెట్టు మల్లేష్, కొత్త సురేష్,మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పని తీరుపై రివ్యూ

పని విధానంలో మార్పు రావాలి – ప్రత్యేక అధికారి

చెర్వుగట్టు ఆలయంలో తనిఖీలు

ఫిర్యాదుల మేరకే తనిఖీలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** ఇటీవలి కాలంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు దేవాలయంలో భక్తులు గత కొద్ది కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి.విషయాన్ని పరిశలించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన పిడి శేఖర్ రెడ్డి బుధవారం దేవాలయంలో అకస్మి కంగా తనిఖీలు చేపట్టారు.ప్రస్తుతం జరుగుతున్న పనితీరుపై రివ్యూ నిర్వహించి పని విధానంలో చేయవలసిన మార్పులను ఆయన సూచించారు. లడ్డూ ప్రసాదాలు, దర్శనం టిక్కెట్లు వంటి అంశాలపై అధికారులు మరియు సిబ్బందితో చర్చించి పలు విషయాలను అడిగి తెలుసు కుని సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ప్రసాదాల విషయంలో నాణ్యతతో పాటు అవి అందించే సమయాన్ని కూడా పాటించాలని సూచించారు.అదేవిధంగా భక్తులు స్వామి వారికి సమర్పించే కానుకలను హుండీలలో మాత్రమే వేసే విధంగా చూడాలని సూచించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని, అదేవిధంగా వారికి అందించే సేవలు నాణ్యమైనవిగా ఉండాలని అన్నారు.పని తీరులో మార్పు తీసుకువచ్చి మరోమారు భక్తుల నుండి ఫిర్యాదులు రాకుండా చర్యలు చేపట్టాలని , అందుకు తగిన మార్పులను కూడా చేపడతామని అన్నారు. మున్ముందు మరిన్ని మార్పులు చేపట్టి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూస్తామని, సిబ్బంది అధికారులకు పూర్తిగా సహకరించాలని అన్నారు.గట్టుపైన , కింద అమ్మవారి ఆలయంలో పరిసరాలను కలియతిరిగి పరిశీలించారు.అదేవిధంగా వివిధ హక్కుల టెండర్‌దారులతో కూడా ఆయన మాట్లాడారు.సిసి కెమరాల పనితీరు, అర్చకుల పని వేళలు, గట్టుపైన క్రింద గదుల స్థితిగతులు వంటి విభిన్న అంశాలను ఆయన కూలంకశంగా పరిశీలించి తగు సూచనలను అందించారు.కార్యక్రమంలో ఆయన కార్యనిర్వహణాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



# పసల మరియా దాసుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 12 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన పసల మరియా దాసు (రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు) అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వేముల వీరేశం ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ స్వామి, శ్రీనివాస్‌గౌడ్, కర్ణాకర్‌రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమాయమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్

*నకిరేకల్ 12 ప్రభాతవార్త*



నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి అత్తయ్య అమాయమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, చెన్నయ్య, మాజీ సర్పంచ్ సైదులు గౌడ్, మాజీ వార్డు మెంబర్ గంగాధర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

*కేతేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*



శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలోని ప్రతిష్టాపన చేసిన 17 గణపతి విగ్రహాలను భీమారం, ఉప్పలపాడు గ్రామంలో మరియు కొప్పోలు గ్రామంలో ప్రతిష్టాపన చేసిన 14 గణపతి విగ్రహాలను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్

*కేతేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలానికి చెందిన నకిరేకల్ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు పసల మరియదాసు గుండెపోటుతో మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన ముత్తినేని విజయ్ మాతృమూర్తి ధనమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆపాఠశాల ఉపాధ్యాయులతో ఆయన సమావేశమై మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, మెను పాటించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఆయా సబ్జెక్టుల వారిగా ఉత్తమ బోధనలు చేయాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్రావు, రాంరెడ్డి, అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఈ నెల 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. 17వ తేది నిర్వహించ నున్న ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై గురువారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 17వ తేదిన జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామపంచాయతీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 17వ తేది ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని పోలీసు గౌరవ వందనంతో పాటు జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవానికి పోలీస్ పరేడ్ మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాలకు విద్యార్థులతో పాటు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాల ఉద్యోగులందరు హాజరుకావాలని ఆదేశించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ, డిపిఆర్ఓలను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుక ఆహ్వాన పత్రికలను ప్రజా ప్రతినిధులు, ముఖ్యులు అధికారులందరికి ముందే పంపించాలని జాతీయ పతాకావిష్కరణ తర్వాత ముఖ్య అతిథి జిల్లా ప్రజలకు ఇచ్చే సందేశాన్ని తయారు చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే వారందరికి సీటింగ్ ఏర్పాట్లతో తాగునీరు, టెంట్లు, శానిటేషన్, ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఏర్పాట్లలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజాపాలన దినోత్సవ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో పాటు పోలీసు గౌరవ వందనానికి అలాగే బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని ఇందుకోసం ప్రత్యేకంగా ఒకరిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన చేసే ఏర్పాట్లపై మాట్లాడారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌కు జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కేంద్ర బృందం

–జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల నుండి వివరాల సేకరణ

–బాధితులతో నేరుగా మాట్లాడిన బృందం సభ్యులు

–వివిధ విభాగాల అధికారులకు పలు సూచనలు



**కోదాడ ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన కోదాడ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముప్పు ప్రాంతాలైన అనంతగిరి మండలం గోండ్రియాల, కోదాడ మండలం తొగర్రాయి, నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురంలను కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించింది. ఈ బృందంలో కల్నల్ కేపీ సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్, శివప్పలు కోదాడ నియోజకవర్గంలో పర్యటించి వరద ముప్పుకి గురైన ఇండ్లను, వరదలో మునిగిన అలాగే ఇసుక మొటలు పెట్టిన పోలాలను, వరదతో దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలను పరిశీలించారు. ఖమ్మం పర్యటన నుండి వచ్చిన అధికారుల బృందానికి అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆహ్వానం పలికారు. గోండ్రియాలలో వరద ముప్పుతో కూలిన గూటి పార్వతమ్మ, గంటు గరతయ్య ఇండ్లని పరిశీలించారు. అలాగే వరదతో ఇంట్లోకి సామాగ్రి అంత కొట్టుకోనిపోయిన గౌరవరపు రవి ఇంట్లోకి వెళ్ళి చూసారు. అలాగే మండల ప్రాథమిక పాఠశాలను, ఉన్నత పాఠశాలలను అధికారుల బృందం పరిశీలించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ చల్లాలని, యాంటీ ల్వారాస్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో 15 రోజులలో 3 సార్లు డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వరద ముప్పుతో తెగిన రోడ్డు, వంతెనను పరిశీలించారు. తెగిన రోడ్డు వంతెన వద్ద ఏర్పాటు చేసి ఛాయ చిత్ర ప్రదర్శన ద్వారా జిల్లా కలెక్టర్ గ్రామంలో వరద వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారుల బృందానికి వివరించారు. వరద ముప్పుతో దెబ్బ తిన్న నామాల సాయిలు ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. అలాగే వరదతో ఇంట్లో సామాగ్రి అంత కొట్టుకోనిపోయిన వంగాల మమతతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. అలాగే వరదతో కూలిన విద్యుత్ స్తంభాలపై, విద్యుత్ సరఫరాపై అధికారులు, కేంద్ర అధికారుల బృందానికి వివరించారు. అనంతరం వరదతో మునిగిపోయిన పంటలు, కోతకు గురై ఇసుక మెటలు పెట్టిన పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు భారీ వర్షంతో వచ్చిన వరద వల్ల తమకి జరిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యానారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ రఘు, తహసిల్దార్ హిమ బిందు, వాజీద్ అలీ, స,రిత, ఎంపీఓ పాండు రంగన్న, కార్యదర్శిలు వీర ప్రభాకర్, అభిలాష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగార్జునసాగర్‌లో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ మార్గదర్శకుడు దాజీ పర్యటన

**నాగార్జునసాగర్ 12 ప్రభాతవార్త** రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ మార్గదర్శకుడు దాజీ ప్రపంచ పర్యటన దేశ పర్యటనలో భాగంగా నేడు నాగార్జునసాగర్‌కు వస్తున్నారు. వారి కార్యక్రమ వివరాలను కింద నిర్వహకులు అందజేశారు. మీడియా మిత్రులు పాల్గొనాలని కోరుతున్నాము. ప్రపంచ వ్యాప్తంగా 160 దేశాలలో 5 వేలకు పైగా ఆధ్యాత్మిక కేంద్రాలు గల హార్ట్ ఫుల్‌నెస్ (శ్రీరామచంద్ర మిషన్ ) గ్లోబల్ గైడ్ పూజ్య దాజీ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం గత కొన్ని నెలలుగా విదేశీ పర్యటనలో అనేక కేంద్రాలను సందర్శించి అక్కడి ఆధ్యాత్మిక అభిలాషులందరికి సందేశాలు ఇస్తూ వచ్చారు. అలాగే గత నెలలో ఉత్తర భారతదేశ పర్యటనలో అనేక హార్ట్‌ఫుల్ నెస్ కేంద్రాలను సందర్శిస్తూ యోగ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగానే పూజ్య దాజీ రేపు ఉదయం 11 గంటలకు హార్ట్ ఫుల్ నెస్ సెంటర్, పైలాన్ కాలనీ, నాగార్జునసాగర్‌ను సందర్శించనున్నారు. రేపటి కార్యక్రమంలో వారు ఉదయం 11 గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు గ్రూప్ మెడిటేషన్‌తో పాటు ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఎదుర్కోంటున్న అనేక మానసిక, శారీరక భావోద్వేగ రుగ్మతలు మరియు ఇతర విషయాలపై సందేశం ఇస్తారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నివాసులు మరియు పరిసర ప్రాంతాల నుండి అనేక మంది పాల్గొంటారు. ప్రపంచంలోనే ప్రముఖ బుద్ధి కేంద్రం దాజీ సందర్శిస్తారు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులే. ఈ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ హార్ట్ ఫుల్‌నెస్ టీం సభ్యులు మరియు సెంటర్ కో ఆర్డినేటర్ సత్యేంద్ర ప్రకాష్ నిర్వహిస్తున్నారు.

# యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నడిగూడెం మండల కేంద్రంలో గురు వారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్య క్రమం ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం, కేజీబీవీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలు, వల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలు, రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు పూర్తి చేయడం జరిగింది. సభ్యత్వ నమోదులో భాగంగా యుటిఎఫన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేజీబీవీ సమస్యలు గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలపైన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు మోతిలాల్, ఉపాధ్యాక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, సీనియర్ సభ్యులు ఎల్ఎన్ చారి, వెంకటరెడ్డి, రామదాసు తదితరులు పాల్గొన్నారు.




# కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాన్ని సాధించేందుకు సెలవు దినాలలో సైతం పనిచేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాన్ని సాధించేందుకు సెలవు దినాలలో సైతం పనిచేయాలి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన తన చాంబర్‌లో 2023-24 కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, ఎఫ్‌సిఐ అధికారులతో సమీక్షించారు. 2023-24 ఖరీఫ్, రబీకి సంబంధించిన సిఎంఆర్‌ను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు విధించిందని అయితే గడువు చేరుకునేందుకు 18 రోజులు మాత్రమే మిగిలి ఉందని ఈ వారం వచ్చేవారం సెలవులు ఉన్నందున సెలవు రోజుల్లో సైతం మిల్లర్లు, సిబ్బంది పనిచేసి సిఎంఆర్ లక్ష్యాన్ని సాధించా లని కోరారు. ముఖ్యంగా 2023 ఖరీఫ్ సిఎంఆర్ ఏ ఒక రేక్ పెండింగ్ లో లేకుండా ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని రబీ సిఎం ఆర్‌ను 30వ తేది లోగా చెల్లించాలని కోరారు. ఇందుకు పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది, మిల్లర్లు సమన్వయం చేసుకోని సిఎంఆర్ చెల్లింపును పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది సిఎంఆర్ సాధనలో నిరంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి సిఎంఆర్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, ఎఫ్‌సిఐ మేనేజర్ రఘుపతి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు హనుమంతు, కార్యదర్శులు, రైస్ మిల్లర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని

– ప్రజా పాలన నిర్వహణకై ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు, ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్‌లతతో కలిసి సంబందిత శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం, మండలాలలో నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే బక్తులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల పరివేక్షణకు అధికారులకు విదులు కేటాయించామని, ఆయా శాఖ అదధికారులు సిబ్బంది షిఫ్టులవారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం జరిగే చోట క్రేన్స్ ఏర్పాటు, ఫుడ్ లైట్స్, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు జిల్లా యంత్రాంగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి ఉంటుందని భక్తులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ పంచాయతీ సిబ్బంది. నిరంతరం పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. పంచాయతీ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అదికారులు భక్తులకు త్రాగునీటి ఏర్పాటు చేయాలన్నారు



# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలతో ఉక్కిరిబిక్కిరి

## -అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*గుండాల ప్రభాతవార్త:*



చిన్నారులల్లో పోషణలోప నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సూచించారు. గురువారం ఆయన గుండాల మండలం ఆనంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను, మందులను, రిజిష్టర్లు భౌతికంగా ఉన్న స్టాక్ వివరాలను, పేషెంట్ల ప్రిస్కిప్షన్స్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేకంగా జ్వర సర్వే చేపట్టాలని, వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో అవగాహన చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్రం డాక్టర్ యూనస్‌కు సూచించారు. అనంతరం అదే గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ సందర్శించి పదవ తరగతి ఫిజికల్ సబ్జెక్ట్ సంబంధించిన డిజిటల్ క్లాస్‌లను చూశారు. 8వ తరగతి విద్యార్థులను వారు సబ్జెక్టుల విషయ పరిజ్ఞానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రక్కనే పాఠశాల విద్యార్థుల అంగన్వాడీ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ అస్సెస్మెంట్ క్యాంప్‌ను పరిశీలించారు. వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, పోషణ లోపం నివారణపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, తరచూ మెడికల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయురాలు, పునర్వసు, అంగన్వాడీ టీచర్ స్వప్నలకు సూచించారు. అనంతరం కొమ్మాయిపల్లి సబ్ సెంటర్ సందర్శించి వైద్య సేవల పట్ల డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కొమ్మాయిపల్లి అంగన్వాడీ చిన్నారులతో మాట్లాడారు. చిన్నారులు పాటలు పాడారు. అల్పాబెట్ అప్పజెప్పడంతో కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా జిల్లా కలెక్టర్ మారుమూల ప్రాంతమైన గుండాల మండలంలోని



కొమ్మాయిపల్లి గ్రామాన్ని సందర్శించడంతోపాటు స్థానిక గ్రామంలో కొనసాగుతున్న వైద్య సేవల, పాఠశాలల పనితీరులపై ఆరా తీయడంతో సంబంధిత అధికారులు కొంత అయోమయానికి గురయ్యారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ జలకుమారి, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ హైమావతి, డాక్టర్ యూనస్, ఇంచార్జి ఎంపిఓ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించిన కేంద్ర బృందం

## - ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టం వివరాలను తెలిపిన అధికారులు

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతుల పొలాలు, చెరువులను కేంద్ర కమిటి బృందం సభ్యులు రాకేష్ మీనా ఐఏఎస్, మేయర్ కన్సల్, డాక్టర్ శివర్ధన్‌రెడ్డిలు గురువారం



పరిశీలించారు. మండలంలోని బూరుగడ్డ నల్లకట్ట చెరువు ప్రాంతం, సమీప పొలాలను ఈ సందర్భంగా పరిశీలించి స్థానిక ఇరిగేషన్, పంచాయితీరాజ్



అధికారులతో, రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే డివిజన్‌లో జరిగిన నష్టం వివరాలను స్థానిక అధికారులు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వారికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వరినారు వేసిన పంట నష్ట పోవడంతోపాటు పొలాల్లో భారీగా మట్టి, ఇసుక మేటలువేసి సేద్యం చేయని విధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ రామకిశోర్, డిఈ భిక్షం, ఏడిఏ రమావత్ రవి, తహసిల్దార్ నాగేందర్, పంచాయితీరాజ్ డీఈ టోక్యానాయక్, ఏవో స్వర్ణ, సిఐ జి.చరమందరాజు, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఎస్ఐ ముత్తయ్య, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫి వర్తిస్తుంది

## -వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



రైతు రుణమాఫీ పథకం కింద అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫి వర్తిస్తుందని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులుభూక్యా దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని జాలు బాయితండా, రాయినిపాలెం గ్రామాల్లో రేషన్‌కార్డు లేనిరైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే ప్రత్యేక యాప్ ద్వారా రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్నిపరిశీలించిన అయన అనంతరం మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్‌తో కలిసి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుఅధైర్యపడకుండా ప్రభుత్వం రుణమాఫీ వర్తింప చేస్తుందని, రైతులు తమ సందేహాలను నివృత్తి కొరకు వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలన్నారు. అదే విధంగా రైతులు తమ పంటలకు సోకిన చీడపీడల నివారణకు వ్యవసాయాధికారులసూచన మేరకు పురుగు మందులను పిచికారి చేయాలన్నారు. వారి ఏఈఓ అఫ్రిన్, రైతులు బసవయ్యగౌడ్, చిలుకల మురళీయాదవ్, పోల గానివె ంకటేష్‌లున్నారు.

# చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రాత్మకం

*కట్టంగూర్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త*



తెలంగాణ ముద్దబిడ్డ,వీరనారి చాకలి ఐలమ్మ పేరును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి ఉమెన్స్ కాలేజికి పేరు పెట్టడం ఎంతో చారిత్రాత్మకమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ చాకలి ఐలమ్మ భీమిరెడ్డి నర్సింహారెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడిందని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని నియమించడంపై చెరుకు శ్రీను హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థికి శక్తివంతమైన ఆయుధం చదువు

## -నల్లగొండ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

విద్యార్థికి శక్తివంతమైన ఆయుధం చదువు అని నల్లగొండ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డు బాలుర గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మంచి విద్యార్థిగా ఉండాలని, పాజిటివ్ ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,కానిస్టేబుల్ మదుసూదన్ రెడ్డి, భీమనపల్లి శ్రీకాంత్, సునీల్, విజయలక్ష్మి, లక్ష్మి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర దిగ్భ్రాంతి

*నల్లగొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాపసభను నిర్వహించిరు. ఈ సందర్భంగా ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచెలంచెలుగా ఎదిగిన సీతారాం ఏచూరి పోరాట జీవితాన్ని గుర్తు చేశారు. . ఈ సంతాప సభలో సీపీఎం జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, బండ శ్రీశైలం,లక్ష్మినారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండీ సలీం, నర్సి రెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, సైదులు, అనంతుల శంకరయ్య, పరిపూర్ణచారి, మనెం బిక్షం, వెంకటేశం, నర్సింహమ్మ, కృష్ణారెడ్డి, సరోజ, సాజిద్, మహబూబ్ ఆలీ, అశోక్, జానయ్య, నరేష్, రాము పాల్గొన్నారు.

# ఏచూరి అశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలి

### -రాష్ట్ర కమిటి సభ్యుడు డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల మిర్యాలగూడ సిపిఎం కమిటి అధ్వర్యంలోనివాళ/లర్పించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంసిపిఎం రాష్ట్రకమిటి సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ మాట్లాడుతూ బాల్యం దశ నుండే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారని, జీవితాంతంకమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారని, రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడుగా ఉండి పేద ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో గలమెత్తినసాయకుడన్నారు. అయన అశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జగదీష్‌చంద్ర,సత్యనారాయణరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, శశిధర్‌రెడ్డి, రాంమూర్తి, ఎండి అంజాద్, అయూబ్, గాదె పద్మ, గోవర్ధన, కోడిరెక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ పోలీస్‌స్టేషన్లో అవినీతి అరోపణలపై

### ఒకేసారి ముగ్గురిపై వేటు..? ఎస్ఐ వేకెన్సీ రిజర్వ్‌కు ఎటాచ్

### - ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ మరో చోటికి బదిలీ

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్లో సస్పెన్షన్ల అనవాయితీ కొనసాగుతోంది. అవినీతి అరోపణలపై ఒకేసారి ఎస్ఐ, ఎఎస్ఐ, హెడ్‌కాని స్టేబుల్‌పై వేటు పడినట్లు విశ్వసనీయ సమాచారం. అక్రమ దందాదారుల నుండి మామూళ్లు, సివిల్ పంచాయతీలలో సెటిల్‌మెంట్లుచేస్తున్నారంటూ అరోపణలు వెలు వెత్తిన నేపధ్యంలో ఎస్ఐ నరేష్‌కుమార్‌ను వేకెన్సీ రిజర్వ్‌కు అటాచ్ చేయగా, ఎఎస్ఐ గిరిని చందంపేటకు, హెడ కాని స్టేబుల్‌బి టినాయిక్‌ను చింతపల్లి స్టేషన్‌కు బదిలీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

# పోషణ మాసోత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఐసిడిఎస్ పరిధిలోని 9వ అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాస వారోత వాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్‌వైజర్ సోమమ్మ మాట్లాడుతూ ప్రీ స్కూల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు 3 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఆట పాటలతో కూడిన అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి వారికి వివరించి పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, అంగన్వాడి టీచర్లు ఆశ, పద్మ, ఆయమ్మ సంధ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొనా న్నరు

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### - కేసు నమోదు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రాంతానికి అక్రమంగా అనుమతి లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన పెండెం సైదులు, పెండెం పాపయ్యలు చిల్లేపల్లి మూసీ నది నుండి ట్రాక్టర్ల ద్వారా హుజూర్‌నగర్‌కు అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా గోపాలపురం గ్రామ సమీపంలో పట్టుకున న్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

.

# ఒక లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మరొక లారీ డ్రైవర్ మృతి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

స్థానిక సిమెంట్ పరిశ్రమలో గల లారీ పార్కింగ్‌లో బుధవారం రాత్రి తన లారీ టైర్ల గాలి చెక్ చేసుకుని తన లారీని స్టార్ట్ చేసుకునేందుకు లారీ ఎక్కుతున్న డ్రైవర్ మహేష్ (25)ను మరొక లారీ డ్రైవర్ గోపి తన లారీని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతు లారీ ఎక్కుతున్న మహేష్‌ను ఢీ కొట్టడం వల్ల లారీ ఎక్కుతున్న డ్రైవర్ మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సూర్య సిమెంట్ ట్రాన్ స్పోర్ట్‌లో 3 సంవత్సరాలనుంచి పని చేస్తున్న మహేష్ ఇక్కడ సిమెంట్ లోడు కొరకు పరిశ్రమకు వ చ్చి బుధవారం లోడింగ్ తర్వాత పట్టాలు కట్టుకునేందుకు పార్కింగ్‌లో పెట్టి కొద్దిసేపు విరామం తర్వాత మరల లారీ ఎక్కుతుండగా పక్కనే ఉన్న లారీ డ్రైవర్ తన లారీతో ఢీ కొట్టడం వల్ల రెండు లారీల మద్యలో పడిపోయి మహేష్ అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత ం హుజూర్‌నగర్ ప్రభుత్వ వై ద్యశాలకు తరలించారు. మృతుని తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గురువారం ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# గుర్తు తెలియని మహిళ మృతి

*నల్లగొండ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:*

నల్లగొండ ప్రభుత్వ ఆసుప తిలో గుర్తు తెలియని మహిళ మృ తి చెందినట్లు టూటౌన్ ఎస్ఐ నాగరాజు గురువారం తెలిపారు. మృతి చెందిన మహిళ వయస్సు 60 సంవత్సరాలు ఉంటుందని, భిక్షాటన చేస్తూ అనారోగ్య కారణా లతో ఆసుపత్రి ఆవరణలోని రేకుల షెడ్ కింద మృతి చెందిన ట్లు తెలిపారు. మహిళా ఆచూకి తెలిసిన వారు 8712670176 గాని లేక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ నాగరాజు కోరారు.

# ఏచూరి మరణం పట్ల గుత్తా దిగ్భ్రాంతి

*నల్లగొండ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:*

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన ఎంతో సేవ చేశారని ఆయన అన్నారు. ఆయన లేని లోట పూడ్చలేనిదని అన్నారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్ధిస్తున్నట్లు గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి

*త్రిపురారం,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మరణం పట్ల పార్టీ మండల శాఖ కార్యదర్శి దైద శీను ఆధ్వర్యంలో గురువారం ఘన నివా ళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952 ఆగస్టు 12 చెన్నైలో జన్మించిన ఆయన 1974లో పార్టీ విద్యార్థి అనుబ ంధ సంఘం ఎస్ఎఫ్ఐలో చేరి జెఎన్టీయులో 3 పర్యాయాలు విద్యార్థి సంఘం నాయకుడిగా గెలిచి అంచెలంచెలుగా ఎదిగి పార్టీలో ఎన్నో పదవులు నిర్వహించిన ఆయన రాజ్యసభ సభ్యుడిగా చట్టసభల్లో ప్రజావాణి వినిపించిన గొప్ప నేత అన్నారు.ఆయన మృతిపట్ల మండల కమిటి సభ్యులు కొప్పు వెంకన్న,గోగుల ఇద్దయ్య,చందనబోయిన రామచంద్రం,ఎస్‌కె జాను,పల్లను వెంకన్న,అంజయ్య,రాములు సంతాపం వ్యక్తం చేశారు.




# ఘనంగా దశమవార్షికోత్సవాలు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంలోని సహారా అపార్ట్‌మెంట్‌లో వినాయక చవితి నవరాత్రి దశమ వార్షికోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి.గురువారం ఉత్స వ కమిటి అద్యక్ష, కార్యదర్శులు చేపూరి నాగరాజు, గుండా రామ్మూర్తిలు మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామివారికి భక్తి శ్రద్దలతోపూజలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్స వాల చివరి రోజు వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు రంగయ్య, కక్కినేని భాస్కర్‌రావు, గుడిపాటి ప్రకాష్, గూడ అంజనేయులు, గుండా గోపయ్య, పొలిశెట్టియల్లయ్య, చీదెళ్ల హరిప్రసాద్, బ్రహ్మదేవర శ్రీనివాస్, కందూరి గంగాధర్, బానోతు సైదానాయక్, రాంబాబు, ఓరుగంటి సత్యనారాయణ, టంగూరిరాజారాం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

*వేములపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



జాతీయ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుమంటాని పిడి శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో 13వ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2023-24 అర్థిక సంవత్సరంలో 7767 మంది కూలీలు పనిచేశారన్నారు. వారి ద్వారా242 పనులకు గాను రెండు కోట్ల 79లక్షల 73,455 రూపాయలు బిల్లులు చెల్లించినట్లుగా పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్‌అసిస్టెంట్‌కు 11వేల రూపాయాల జరిమానా విధించగా రూ.9754లను రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకంలోకొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరికి వంద రోజుల వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రావు, అంబుడ్స్ మెన్ గోరి, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఎంపిడిఓ శారద, ఏపిఓ మిరాజ్‌ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

*వేములపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

వేములపల్లి మండలం మొల్కపట్నంలోని రామాలయం గుడి వద్ద గణేష్ నవరాత్రి ఉత్స వాలను గణేష్ యూత్ కమిటి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా గురువారం మాలి పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం మాలి హరీష్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, పురుషోత్తంరెడ్డి ప్రజా సేవకుడని, అయన సేవా మార్గంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి పృద్వికుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, అంజిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పండుగలు సాంప్రదాయబద్ధంగా ప్రశాంతంగా జరుపుకోవాలి

త్రిపురారం,12సెప్టెంబర్,ప్రభాతవార్త:

వినాయకచవితి పర్వదినం సందర్భంగా వాడవాడలో కొలువైన గణనాథులు భక్తులనుండి విశేష పూజలు అందుకుంటున్నారు. హిందువుల తొలి పండుగగా జరుపుకునే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపాలను సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి అందులో కొలువైన విగ్రహాలు నిత్యం పూజలతో కళకళలాడుతున్నాయి. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రసాదాలు సమర్పించడంతోపాటు కోలాటాలు, భజనలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు దాతల సహకారంతో స్వామివారికి ప్రసాదాలు , మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలో అడవిదేవలపల్లి రహదారిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంవద్ద గురువారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల(డ్రిప్)వెంకటట్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ధైద శీను, పిబి శ్రీను, జానకిరామ్‌రెడ్డి, పోలగాని సైదులు గౌడ్, తదితరులు ఉన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

## తూముల భుజంగరావు

పెన్‌పహాడ్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని ప్రజలు, భక్తులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మాజి మార్కెట్ కమిటి చైర్మన్ ,టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉంటే ఆధ్యాత్మికంగా ఎదుగుతారని, భక్తిభావాన్ని పెంపొం దించుకోవాలన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యువతను ఆయన అభినందించారు. యూత్ సభ్యులు భుజంగరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు ఊరుకొండ రాధాకృష్ణ, శేనగాని రాంబాబుగౌడ్, ఒగ్గు రవి, యూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# పోరాట యోధున్ని దేశం కోల్పోయింది

## -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దిగ్భ్రాంతి కలిగించిందని రాష్ట్ర రోడ్లు, భవనముల, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్ర కటన ద్వా రా తెలిపారు. నిరు పేదల పక్ష పాతిగా ప్రజల కోసం పోరాడిన ఒక గొప్ప ప్రజా పోరాట యె ాధుడిని ఈ దేశం కోల్పో యిందని ఆయన అన్నారు. విల ువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన



సీతారాం ఏచూరి ఆదర్శ ప్రాయులని, పవిత్ర ఆత్మకు సద్గతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్ధిస్తున్నానని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సీతారామ్ ఏచూరి మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిపిఎం నాయకులు

పెన్‌పహాడ్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:

సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉధ్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. గరువారం మండల కేంద్రంలో వారు ఏచూరి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మాట్లాడారు. దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఆయన ప్రస్థానాన్ని వివరిస్తూ దేశంలో అనేక సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమన్నారు. దేశాభివృద్ధికి ఏచూరి చేసిన సేవలు, సూచనలు మరువలేనివన్నారు. ప్రజలుకు మేలు జరిగే అనేక చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి కృషి మరువలేనిదని, ఆయన మరణం జాతీయ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉధ్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి సంతాప సూచకంగా ప్రతి గ్రామంలో సంతాప దినాలు పాటించాలని సూచించారు.

# నేడు గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన

## ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:

నేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శింప బడుతుందని ఎంపిడివో జంజనాల వెంక టేశ్వర్‌రావు తెలియజేశారు .గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలు, ఆవాస గ్రామాలకు సంబం దించిన 256 వార్డులకు చెందిన ఓటర్ల జాబితా సిద్ధం చేశామని దానికి సంబందించి ముసాయిదా జాబితా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలోల ఉంటుందని , వాటిని ఓటర్లు పూర్తిగా పరిశీలించుకుని , ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీవరకు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు.



# ఓ బొజ్జ గణపయ్య... మా పూజలందుకోవయ్యా..

పెన్‌పహాడ్,12సెప్టెంబర్,ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణంలో సంతరించుకుంది. మండల పరిధిలోని వివిద గ్రామాలలో ,తం డాలలో వినాయకుడు ఘనంగా పూజలందుకున్నాడు. కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామంలో



అశోక్ నగర్‌లో జర్నలిస్ట్ చెరుకుపల్లి నాగేశ్వర్‌రావు ధర్మపత్ని ధనలక్ష్మి, మాతృమూర్తి సావిత్రమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గ్రామాల్లో పోలీసులు చర్యలు చేపట్టారు.

సూర్యాపేట వార్త

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## ..సిడిపివో చంద్రకళ

త్రిపురారం,12సెప్టెంబర్,ప్రభాతవార్త:

సమగ్ర శిశు మహిళాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని దామరచెర్ల ప్రాజెక్టు సిడిపివో ఎన్. చంద్రకళ అన్నారు. రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవంలో భాగంగా గురువారం చెన్నాయిపాలెం సెక్టార్ పరిధిలోని మాటూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంతోపాటు పూర్వ ప్రాథమిక విద్యతోపాటు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు సమతుల ఆహారం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఆకు కూరలు, గుడ్లు, పప్పుదినుసులలతోపాటు పాలు అందించడం, చిన్నారుల శారీరక ఎదుగుదల , పౌష్టికాహార లోప నివారణకు ప్రత్యేక శ్రద్ధవహించి వారి బరువునుతూచే కార్యక్రమం, రక్తహీనత లేకుండా అవసరమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. బాల్యవివాహాల నియంత్రణ, ఆడపిల్లల సంరక్షణ, కిశోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటమ్మ, పాఠశాలప్రధానోపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్లు పద్మ, పుష్పలత, అరుణ, నీలాబాయి, తదితరులు ఉన్నారు.

# రూ.కోటిన్నర నిధులు మంజూరు చేయండి

మోత్కూర్ ప్రభాతవార్త:

జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి మోత్కూర్ సహకార సంఘానికి రూ.1,50,00,000 నిధులు మంజూరు చేయాలని జిల్లా సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డికి గురువారం మోత్కూర్ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి సంఘంలో నేటి వరకు 223 మందికి రూ.1,96,24,000, కొత్త సభ్యులకు 108 మందికి గాను 86,49,000 అప్పులు బట్వాడా చేయడం జరిగిందని, మాఫీ అయిన వారికి, కొత్త వారికిగాను పంట రుణాలు బట్వాడా చేయుటకు రూ.85 లక్షల 70 అప్పు దరఖాస్తు సిద్ధంగా ఉన్నాయని జిల్లా అధ్యక్షునికి తెలియపరిచి మొత్తం రూ.1,50,000 అప్పు సంఘానికి మంజూరు చేయుటకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పంట రుణాలు కావలసిన రైతులు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసినట్లయితే వారికి కూడా అప్పులు ఇచ్చుటకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నల్గొండ నుండి అనుమతులు ఇవ్వనున్నట్లు పేలపూడి వెంకటేశం తెలిపారు.

# ఏపీ సీఎంను కలిసిన మంత్రి ఉత్తం దంపతులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

తెలంగాణ నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి గురువారం విజయవాడలో ఏపి సిఎం చంద్రబాబు నాయుడు నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఏపి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి 4వ సారి సిఎం అయినందుకు వారికి అభినందనలు తెలిపారు.



# సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటు

## -వారి ఆశయాలను కొనసాగిస్తాం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రపంచ మేధావి, సీపీఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటిస్తూ సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ.. మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త, సీపీఎం అగ్ర నేతలు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, హరికిషన్ సింగ్, సర్జిత్‌ల పర్యవేక్షణలో భారతదేశం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో గుర్తించగలిగిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీపీఎం నాయకులు వల్దాస్ హరికృష్ణ, మంద కిరణ్ కుమార్, మునావత్ అశోక్, పబ్బతీ యాదగిరి, వోల్దాసు బావ, పొన్నం మల్లేష్, ఎల్.బాలయ్య, పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ సభ్యులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. దేశం యొక్క గౌరవాన్ని కాపాడవలసిన రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా దేశంలో ఉన్న అత్యున్నత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల విధానాన్ని అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. జమ్ము కాశ్మీర్ ఎన్నికల వేళ రద్దు చేసిన ఆర్టికల్ 370 మళ్లీ పునరుద్ధరిస్తమని మానిఫెస్టోలో పెట్టడం, రిజర్వేషన్లు ఎత్తివేస్తామనడం అవగాహన రాహిత్యమని, వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, నీలం రమేష్, రామకృష్ణారెడ్డి, యాట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వమా అన్నదాన కార్యక్రమం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీ గణేష్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శివగల్లీ, మెయిన్ రోడ్ వద్ద గణపతి మండపాన్ని, సందర్శించి గణపతి పూజ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా,రు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ ఈ మహా అన్నదాన కార్యక్రమంలో అన్నదాత జ్ఞాపకార్థంగా తాళ్లపల్లి విశ్వనాథం, గుండ్లప్లి శంకర్, దార కృష్ణ, అన్నదీతలు తాళ్లపల్లి నాగరాజు, గుండ్లప్లి వంశీకృనష్ణ, దార నవీన్, పల్లె ప్రవీణ్ పాకకాల యాదమ్మ, మిట్ట వీరేశ్ నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంకు యాదగిరిగుట్ట పుర చైర్మన్ సుధా, వైస్ చైర్మన్ కాటం రాజు, వార్డు కౌన్సిలర్ గౌలికార్ అరుణ రాజేష్, యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మాజీ మర్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పయ్యావుల శ్రీనివాస్, కొమ్మగాని రాము, సుధగాని స్వామి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన అన్నప్రసాదానాన్ని స్వీకరించారు.

## అక్క చెల్లెండ్ల చెరువు అలుగు కాలువకు గండి పంటలు నష్టం

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ అక్క చెల్లండ్ల చెరువు అలుగు కాలువకు రియల్‌టర్ పుణ్యమా అని గండి పడి పంటలు నష్టపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం బాధిత రకైతులు గండి వద్దకు వచ్చి ఆందోళన చెందారు. ఆలుగు కాలువకు ఒక రియల్‌ట్టర్ పైపులు వేసి మట్టి పూడ్చుడంతో చెరువు అలుగు పోసే నీరు ఆ పైపులల్లో పట్టక కాలువకు గండి పడి ఎండీ.రశీద్ అనే కౌలు రైతు పొలం కొట్టుకపోయింది. అదేవిధంగా దిగువ ప్రాంత రైతులకు నీరందక పొట్ట దశ వచ్చిన సుమారు 200 ఎకరాల వరి చెల్లు ఎండిపోతూన్నాయి. ఇటీవల కూడా ఇదే పరిస్థితి నెలకొనగా నీటిపారుదల అధికారుల చొరవతో కేవలం గండి మాత్రమే పూడ్చారు. కాని పైపులు తీసి వేయలేదు. ఆలుగు కాలువకు ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన పైపులను వెంటనే తొలగించి రైతుల పంట చెల్లు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు పబ్బు లక్ష్మయ్య, మెటే రాములు, మైసోళ్ల శంకరయ్య అధికారులను డిమాండ్ చేశారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందాడం చాలా బాధాకరమని, ఏచూరి మృతికి సీపీఎం పార్టీ మండల కమిటీ తరపున జోహార్లు తెలియజేస్తూ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, చిన్న బత్తిని రోమన్, భోగ రమేష్, కోమ్మగాని దశరథ, కొల్లూరు సుధాకర్, బైరపాక సర్వయ్య, దుంప సుదర్శన్, చీరాల ఉపేందర్, వడ్డెబోయిన మహేందర్, వంగపల్లి సాయిలు, చెరుకు అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రశంసా పత్రం అందుకున్న మహేష్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 4వ వార్డు చెందిన రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పులి పలుపుల మహేష్ పట్టణ కేంద్రంలో ఇటీవల రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నాలుగు రక్తదాన శిబిరాలను నిర్వహించడంతో అత్యధిక యూనిట్ డొనేషన్ చేసిన సందర్భంగా జనగాం జిల్లా వైద్యాధికారి డియర్ దివ్య అభినందిస్తూ గురువారం ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం పలువురు చరవాణి ద్వారా వాట్సాప్ గ్రూప్‌లలో శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఎస్ఐకి ఘనంగా సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో నూతన ఎస్ఐగా రజినీకార్ బాధ్యతలు చేపట్టడంతో ఆలేరు మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయపురం నరసింహులు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రజినీకార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు తునికి దశరథ, శనిగరం శ్రీనివాస్, గుండు మధుసూదన్, కోలా నరేష్, ఆకుబత్తిని ప్రభాకర్, సీసా రాజేష్, ఇప్పకాయల ప్రభాకర్, రాయపురం శేఖర్, వట్టిపల్లి శ్రీనివాస్, రాయపురం శ్రీనివాస్, గంజి వెంకటేష్, రాయపురం భాస్కర్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### -జిల్లా వైద్యాధికారి డాక్టర్ యశోద

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యశోధ, డాక్టర్ వాణి ప్రోగ్రాం ఆఫీసర్ డిస్టిక్ ట్రైనింగ్ టీం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ సేవలు, ఫార్మసీ సేవలు, స్టాక్ వివరాలను రిజిస్టర్లను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. డాక్టర్ విజయ్‌ని, స్థానిక వైద్య సిబ్బందిని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పేషెంట్లకు ఇక్కడ లభించే అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల హెల్త్ ఇండికేటర్స్ ఇంప్రూవ్ చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దీర్ఘకాలిక రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు కొత్త స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నామని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. గురువారం పిఏసిఎస్ కార్యాలయంలో సంఘం ద్వారా మంజూరైన దీర్ఘకాలిక రుణాలను లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా డెయిరీ ఫాం ఏర్పాటు కోసం జడ పెద్ద ముత్తయ్యకు రూ.5 లక్షలు, జడ వీరమ్మకు రూ.5 లక్షలు, గొర్రెల పెంపకం కొరకు జడ చిన ముత్తయ్యకు మంజూరైన రూ.8 లక్షల రుణాల చెక్కులను వారికి అందజేశారు. అనంతరం చైర్మన్ జక్కుల నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినందున రుణమాఫీ అయిన రైతులు మరల కొత్త రుణాలను అందజేస్తున్నామన్నారు. పిఏసిఎస్ ద్వారా రైతులకు కావలసిన ఎరువులను, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి,



డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, జక్కుల మల్లమ్మ, కటారి శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గొలుసు శ్రీను, మీసాల శ్యాంసుందర్, కందుల పద్మ, వెంకటేశ్వర్లు, సిఈవో నరేందర్‌రెడ్డి, సిబ్బంది ఉపేందర్, నరేష్, రైతులు తదితరులున్నారు.




# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ అన్నారు. ఆయన గురువారం వన మహోత్సవ కార్య క్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాల్టీలో 8, 11 వార్డులలో కౌన్సిలర్ కొదమగుండ్ల సరితతో కలిసి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ మానవు ని మనుగడకు చెట్లు ఎంతో ఆధారపడతాయని అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు పెంచుకోవడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో రోడ్డు వెంబడి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో మొక్కలు పంపిణీ కార్య క్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌యడవెల్లి అశోక్‌రెడ్డి, ఎస్.కె.నజీర్, శివలక్ష్మి, సైదులు, ఎస్‌కె.జానీ, శ్రీను, కొదమగుండ్ల నగేష్, రాంబాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి సీతారాం చేసిన సేవలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

పార్లమెంట్ సభ్యుడిగా, జాతీయ వామపక్ష నాయకుడిగా ఏచూరి సీతారాం దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రెడ్ సీతారాం ఏచూరి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో అనేక రాజకీయ సంక్షోభాలను గట్టెక్కించేందుకు కృషి చేసిన నాయకుడు, లౌకికవ్యవస్థను కాపాడేందుకు నిరంతరం శ్రమించిన మహా నాయకుడు ఏచూరి అన్నారు. సీతారం ఏచూరి మృతి వామపక్ష పార్టీలకు, దేశ ప్రజలకు తీరని లోటని అనా న్నరు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



ఈ కార క్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కా ర్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, కొండా కోటయ్య, జక్కుల రమేష్, జక్కుల రమ ణ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం సీపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏచూరి ఉన్నత చదువులు చదివి వామపక్ష ఉద్యమాలలో భాగస్వామ్యమై ప్రజల శ్రేయస్సు కొరకు, పేద వర్గాల ఉన్నతి కొరకు తుది శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,



మండల కార్యదర్శి హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జక్కుల వెంకటేశ్వర్లు, తుమ్మకొమ్మ యోనా, మురళి, వీరబాబు, వెంకటస్వామి, వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఏగా రవినాయక్ బాధ్యతల స్వీకరణ

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా (ఏడిఏ) రమావత్ రవి నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రవినాయక్ గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ డివిజన్‌లో ఏడిఏగా 8 సంవత్సరాలు పనిచేసి బదిలీపై హుజూర్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, వ్యవసాయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు వరికి రూ.25 వేలు, పత్తి, మిర్చికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి కోరారు. గురువారం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ మండలంలోని బూరుగడ్డలో ఆర్డీవో వి.శ్రీనివాసులకు, కేంద్ర బృందానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వర్షాల వల్ల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడంతోపాటు గండ్లు పడిన చెరువులను, కుంటలను, కాలువలను మరమ్మతులు చేయాలని కోరారు. అనేకచోట్ల రైతుల పంట పొలాల్లో ఇసుక మేట లు వేసిందని వాటిని తొలగించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు



జిల్లా ఉపాధ్య క్షుడు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, వీరబాబు, ఆవుల సైదులు, భిక్షం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ మరమ్మతులు చేపట్టాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

అకాల వర్షం వల్ల దెబ్బతిన్న సాగర్ ఎడమ కాలువ కట్టలకు మరమ్మతులు చేపట్టాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువా రం స్థానిక రైతు కూలీల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో నడిగూడెం మండలం రాంచంద్రాపురం, మేళ్లచెరువు సమీపంలో కాలువకు పడ్డ గండ్లు 14 రోజులు దాటినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాలువ, చెరువుల మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలిచ్చినా అధి కారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నీరు వృదా కావడం రైతులు నష్టపోతున్నారని వెంటనే గండ్లు పూడ్చాలన్నారు. ఈ కార్య క్రమంలో రైతు లు దేవరం ప్రభాకర్‌రెడ్డి, రేపాకుల వెంకన్న, వీరస్వామి, రాంరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం

## - సల్లగూడు ఎత్తే కార్యక్రమం ప్రారంభం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో అత్యంత వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర ఉత్సవాలకు ఉత్సవ కమిటి నిర్వాహకులు గురువారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ముందుగా నిర్వహించే సల్లగూడు ఎత్తే కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు ఇంటింటికి వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్సవ కమిటి నాయకులు మాట్లాడుతూ ఈనెల 15 ఆదివారం ఊరచెరువులోని పెద్ద ముత్యాలమ్మకు, అలాగే 16న సోమ వారం చిన ముత్యాలమ్మకు, అలాగే 19న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారికి జాతర సందర్భంగా ప్రత్యేక పూజా కార్య క్రమాలు, బోనాలు సమర్పించడంతో పాటు ప్రభ బండ్లతో ఊరేగింపులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల నర్సయ్య, దొడ్డా నర్సింహారావు, తండు ప్రసాద్, బెల్లంకొండ అమర్, రాంశెట్టి రాము, ములకలపల్లి సీతయ్య, నర్సింహ పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ కాలువల ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలి

### జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త)

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల ఎస్సారెస్పీ కాలువ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెలిశాల గ్రామంలో ఎస్సారెస్పీ కాలువ దగ్గర ధర్నా చేశారు. ధర్నా అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు వదలకపోవడం వల్ల మండలంలో కొన్ని వేల ఎకరాల భూములు బీడు భూములుగా మారిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ ద్వారా సరైన సమయానికి రైతులకు నీళ్లు ఇవ్వకపోవడం వల్ల పోసిన నార్లు ఎండిపోయి రైతులు ఏమి చేయలేని దీనా స్థితిలో ఉన్నారని వారు అన్నారు. నీళ్లు వస్తే ఎక్కువ మంది రైతులు కాలువ నీటితోనే ప్రతి సంవత్సరం పంటలు పండిస్తున్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటి వరకు కాలువ ద్వారా నీళ్లు వదలక పోవడం వల్ల అనేక మంది రైతులు భూములు పంటలు వేయకుండా ఖాళీగా ఉన్నాయని ఇప్పటికైనా ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల



చేయాలని లేని యెడల సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను కూడగట్టుకొని ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని సంబంధిత అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు కడారి లింగయ్య, మూల సత్తయ్య, మిరియాల యాదయ్య, పడమటింటి నాగేష్, పానుగంటి శ్రీను, తిరుపురాల సోమయ్య, చిత్తలూరు సోమయ్య, నిర్మల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతికి సంతాపం

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త)



సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం సిపిఎం పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నాం. సీతారాం ఏచూరి మృతి పట్ల తిరుమలగిరి సిపిఎం పార్టీ మండల కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి అమర్ హే కామ్రేడ్ ఏచూరికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, మూల సత్తయ్య, కడారి లింగయ్య, మిర్యాల యాదయ్య, బందెల అబ్రహం, తంగళ్లపల్లి చారి, మిట్టపల్లి లక్ష్మి, నీరుమాల యాకయ్య, సంకేపల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనంలో టూర్ గైడ్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### టిజి టిడిసి, ఎండి మరియు బుద్ధవనం ప్రత్యేక అధికారి

నాగార్జునసాగర్ 12 (ప్రభాతవార్త)

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం (బుద్ధిస్ట్ థీమ్ పార్క్)లో అక్టోబర్ నెలలో వారం రోజుల పాటు టూర్ గైడ్ల కోసం శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ, మేనేజింగ్ డైరెక్టర్ మరియు బుద్ధవనం ప్రత్యేకాధికారి ఎన్.ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. పర్యాటక రంగ నిపుణులతో బుద్ధవనంలో జరిగే ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనే ఆసక్తి గల స్థానిక రిటైర్డు (విశ్రాంత) ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువకులు, బుద్ధవనం ప్రతినిధి డి.ఆర్.శ్యాంసుందర్‌రావును 9010051177 లో సంప్రదించి ఈ నెల 15వ తేది లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించబడుతుందని చివరి రోజు జరిగే పరీక్షల్లో పాసైన వారికి సర్టిఫికెట్లు బహుకరించబడతాయని ఆ తరువాత బుద్ధవనంలో పర్యాటక బృందాలకు నిర్ణయించిన రుసుముపై తమ సేవలను అందించే వీలు కలిపిస్తామని ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

# రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలి: సీపీఎం

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా, రోడ్డు వెడల్పు పనులు నత్త నడకన సాగుతుండటంతో పట్టణ ప్రజలతో పాటు, వివిధ గ్రామాల నుండి పనుల కోసం, మండల కేంద్రానికి వచ్చే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం, పాలకులు మారిన, పనుల్లో వేగం పెరగలేదని, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చెయ్యాలని కోరారు. మోత్కూర్ నుండి కప్రాయపల్లి వరకు కూడ రోడ్డు నిర్మాణంలో జాప్యం మూలంగా, ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి, త్వరగా రోడ్డు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రభాతవార్త, సూర్యాపేట:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మాట్లాడుతూ... పరిస్థితులు అనుకూలిస్తే రిజర్వేషన్లు తీసేస్తాము అని అమెరికాలోని ప్రెస్ క్లబ్‌లో ఇంటర్వ్యూ ఇస్తూ మాట్లాడిన మాటలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది 46 సంవత్సరాల యువనేత అయిన రాహుల్ గాంధీ అమెరికాలోని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతదేశంలో పరిస్థితులు అనుకూలిస్తూ రిజర్వేషన్లు తీసేస్తాను అనటం అత్యంత బాధాకరం నరేంద్ర మోడీ చేతిలో మూడుసార్లు బావు దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో అధికారంలోకి రావడం నరేంద్ర మోడీ ఉన్నంతవరకు హిందువులు ముస్లింలు ఐక్యంగా ఉన్నంతవరకు కష్టం అని భావవించి విదేశాలకు వెళ్లి అక్కడ మీడియా ముందల భారతదేశంలో మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చుపెట్టి చైనా పాకిస్తాన్‌తో చేతులు కలిపి ఈ భారతదేశాన్ని నాశనం చేయాలని ఉద్దేశంతోనే ఈ రోజు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తున్నారు అని మాట్లాడడం జరిగింది. ఈ భారతదేశంలో బిజెపి పార్టీ మరియు నరేంద్ర మోడీ అధికారంలో ఉన్నంతవరకు ఇలాంటి రాహుల్ గాంధీలు కాంగ్రెస్ పార్టీలు 100 మంది వచ్చిన భారతదేశాన్ని నాశనం చేయలేదని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర పారీన్ల ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్‌లోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండిఆబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహా, జిల్లా అధికార ప్రతినిధి పల్సా మల్సూర్ గౌడ్, పత్తిపాటి వవిజయ్, జిల్లా కార్యదర్శులు సలిగంటి శ్రీనివాస్, వీరబాబు, జిల్లా నాయకులు ఆకారపు పరిపూర్ణ చారి, గోగుల రమేష్, మంగిత్య నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు కందుల రమేష్, పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి సలీం, గవాస్ పాషా, శ్రీను, పని తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి

నాగారం 12 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని పసునూరు గ్రామ వాస్తవ్యులు అమరజీవి కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి 26వ వర్ధంతి వేడుకలను సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆయన స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి దొంతమల్ల రాములు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి తను నమ్మిన సిద్ధాంతం కోసం ఉపాధ్యాయ వృత్తిని వదిలి ప్రజల పక్షాన పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసిన నాయకుడిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపేయడం సిగ్గు చేటని అన్నారు. దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి వేడుకలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. సంజీవరెడ్డి న్యూ డెమోక్రసీ సిద్ధాంతాలకు వ్యతిరేకి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు నల్లెడ మల్లారెడ్డి, పోరెండ్ల మల్సూర్, అరుణక్క, ఎనగందుల ముత్తయ్య, ఆవుల మల్లయ్య, సముద్రాల యాదగిరి, జలగం లక్ష్మయ్య, సైదులు, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్‌లో సిసి కెమెరాలు ప్రారంభం

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో నూతనంగా ఏర్పాటు



చేసిన సిసి కెమెరాలు గురువారం నాడు ప్రారంభించారు. పాఠశాలలో పనిచేస్తున్న రాత్రి కాపలాదారుడు ఇటీవల బదిలీపై వెళ్లడంతో పాఠశాల రక్షణకు ఇబ్బందికరంగా ఉందని చెప్పగానే పాఠశాల పూర్వ విద్యార్థి నందాపురం గ్రామానికి చెందిన కోటమర్తి అనిల్‌కుమార్ సుమారు 25 వేల రూపాయల విలువ చేసే ఐదు సిసి కెమెరాలు పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్ అతనిని సన్మానించారు. తాను చదువుకున్న పాఠశాలకు తనకు తోచినంత సహకారం అందించినందుకు తనకు చాలా సంతృప్తిగా ఉందని అనిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, ఉపేంద్ర, జానయ్య, బోసుబాబు, సత్తిరెడ్డి, కంట్లం గౌడ్, విజయలక్ష్మి, అశోక్, భిక్షపతి, గోపి, శాంతిప్రియ పాల్గొన్నారు.

## సీతారామ్ ఏచూరికి సంతాపం

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ మండలం పాలడుగు సీపీఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ ఆలిండియా ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి సంతాపం తెలిపారు. విప్లవ సైదాంతిక సూత్రీకరణలను దేశంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిజాన్ని నడిపించే విధానాన్ని చాటిచెప్పిన మహానేత, కామ్రేడ్ సీతారం ఏచూరిని కొనియాడారు. ఆయన మరణం దేశంలో, కమ్యూనిజానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి

**బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పసుపులేటి**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని హుజుర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు గురువారం డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ వానాకాలం సీజన్ ఇంకో 15 రోజులు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఇంతవరకు రైతు భరోసా కింద రైతు పెట్టుబడి సహాయం అందివ్వకపోవడం, పూర్తిస్థాయిలో రుణమాఫీ ప్రక్రియ కాకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతూ అప్పుల ఊ బిలో కూరుకుపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల సంభవించిన అకాల వర్షాలకు వేసిన పంటలు మునిగి చేతికి రాకుండా పోవడం, ఏక కాలంలో చేస్తా మన్న రుణమాఫీ పూర్తి స్థాయిలో కాకపోవడంతో సాంకేతిక కారణాలు సాకు చూపుతూ కొత్త రుణాలు అందివ్వడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, ఇప ్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని, వెంటనే రైతు భరోసా కింద ఇస్తామన్న ఆర్థిక సహాయం నిధులు విడుదలచేయాలని కోరారు.

# గ్రామీణ వ్యవసాయ విధానాలపై అధ్యయనం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండ్సూ ర్ మధ్యప్రదేశ్‌కు చెందిన బిఎస్‌సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ విధానాలపై నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో గురువారం అధ్యయనం చేశారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటం ద్వారా గ్రామంనందు గల మౌలిక సదుపాయాలు, వసతులు, వ్యవసాయం నందు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని గ్రామంలో పండించే పంటల గురించి వివరిస్తూ రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపడం లేదని, రసాయనాల వలన భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయని వివరిస్తూ, కొద్ది మొత్తంలో అయినా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్ర_వేత్త సి.హెచ్.నరేష్ చేపడుతున్నటువంటి కార్యక్రమాల గురించి, రైతులు ఆయిల్ ఫాం, కూరగాయలు, పూల తోటల సాగు చేపట్టి అధిక నికర ఆదాయం పొందవచ్చని, పంట మార్పిడి వలన జరిగే ఉపయోగాలు, భూసార పరీక్ష వలన జరిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్య క్రమంలో కెవికె గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేష్, రైతులు రామకృష్ణ, వెంకటేష్, సాంబయ్య, నాగరాజు, వినోద్, గోపాల్, ఎల్లయ్య, సోమయ్య, వ్యవసాయ విద్యార్థులు ఈశ్వర్, ఆదినాథ్, అజయ్ గుప్తా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీగణపతి నవరాత్రి ఉత్సవములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీవాసవి భవనంలో గురువారం శ్రీగణపతి నవరాత్రుల ఉత్స వ కార్యక్రమాల్లో భాగంగా 6వ రోజు గణపతిస్వామి వారికి,శ్రీసాయినాధునికి, శ్రీదత్తాత్రేయ స్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు కొప్పురావూరి చంద్రయ్య, విజయ శంకర్, వంగవేటి సాయిబాబా దంపతులు పీటలపై ఆశీనులై కార్యక్రమాలను జరిపించారు. 5 రాత్రులు పూర్తయిన సందర్భంగా 6వ రోజు మండలంలోని అనేక గ్రామాల్లో స్వామివారిని కృష్ణానదిలో నిమజ్జన కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. భజన కోలాటములు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులందరినీ ఆకట్టుకునా ్నయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శన ం ప్రసాదాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గూడరాధమ్మ మరణం సీపీఐకి తీరని లోటు

**-మాజీ జిల్లా వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి**

*గుండాల ప్రభాతవార్త:*



మండలం సుద్దాల గ్రామంలో గూడరాధమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పుష్పగుచ్ఛం వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ మాటా ్లడుతూ.. కమ్యూనిస్టు పార్టీలో (కియాశీలకంగా పనిచేస్తూ భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె భర్త పుల్లయ్య దళములో పోరాటాలు చేస్తుంటే భర్తకు అండగా దళ సభ్యులకు భోజనాలు వండి పెట్టేదన్నారు. సుద్దాల గ్రామంలో రంగారావు దొరకు వ్యతిరేకంగా కూడా పోరాటం చేసిందని, భూస్వామ్య వ్యవస్థను కూల్చి గడీల పాలన అంతమొందించిందన్నారు. మహిళా సంఘంలో కూడా పనిచేస్తూ మహిళలను చైతన్య పరుస్తూ జానకమ్మ, నరసమ్మ, రాధమ్మ, యాదమ్మలు ప్రజా సంఘాలలో చురుకైన పాత్ర పోషించి సుద్దాల హనుమంతు ఆటపాటలతో ప్రజలను చైనత్య పరుస్తూ భూ పోరాటాలను సాగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిచంద్ర, రిటైర్డ్ టీచర్ రాజబోసు, శాఖ కార్యదర్శి పడకండి సత్యనారాయణ చారి, కార్యవర్గ సభ్యులు కృష్ణహరి, స్వామి, బీస దశరథ, గూడ పృధ్వి, బిక్షపతి, కృష్ణారెడ్డి, గోపాల్, కే.మొగులాల్ పాల్గొన్నారు.

## జాతీయ భాష హిందీపై విద్యార్థులు మక్కువ చూపాలి

*వలిగొండ ప్రభాతవార్త:*



జాతీయ భాష హిందీపై విద్యార్థులు మక్కువ చూపాలని ప్రధా నోపాధ్యాయులు ఎస్.భాస్కర్ విద్యార్థులకు సూచించారు. ఈనెల 14న జరిగే హిందీ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. జాతీయ భాష అయిన హిందీని అందరూ నేర్చుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు ఎం.మల్లేశం గులాం జిలాని ఇలా ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో అత్యంత ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలీ షరీఫ్, నర్సిరెడ్డి, సయ్యద్ అలీ, అమృతా రెడ్డి, కృష్ణ ప్రసాద్, మహాలక్ష్మి, మాధవి, కనకదుర్గ, శేఖర్, ఏంఓ శ్రీనివాస్, రంగరాజన్, సత్యం, వలిగొండ, రామన్నపేట మండలాల ప్రధానోపాధ్యాయులు 40 మంది ఉపాధ్యాయులు, 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ పంచాయితీ పరిధిలోని తోకలవారిగూడెం గ్రామానికి చెందిన తోకల సైదమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.32,500ల చెక్కును ఆమె భర్త రాజయ్యకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్, దేవులపల్లి శంకరాచారి, మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు, గజ్జ ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బారీ సోమయ్య, రేఖ, సైదులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



గణపతి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా గురువారం నేరేడుచర్లలోని ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. వేద పండితులు ఇరువంటి శ్రీపాదశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో, భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా నిర్వహించిన కుంకుమ పూజలో అత్యధిక సంఖ్యలో మహిళలుపాల్గొన్నారు. గణపతిపూజా కార్య క్రమంలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఉత్స వాల నిర్వహణ కమిటి సభ్యులు భువనగిరి అంజయ్య, కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ హరిప్రసాద్, రాసంశెట్టి రాంబాబు, కర్నాటి ఆదినారాయణ, అల్లు నాగభూషణం, కన్నెగుండ్ల మట్టయ్య తదితరులు పర్యవేక్షించారు. స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మట్టి గణపతి విగ్రహానికి ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు అన్నంభొట్ల ఫణికుమార్ శర్మ, పూజా కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నదిలో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ సమీపంలోని మూసీ నది వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమసుందర్‌రెడ్డి, ఎస్ఐ రవీందర్, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాసులు పర్యవేక్షించారు. నేరేడుచర్ల పరిసరప్రాంత మండలాల నుండి మూసి నదిలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తుండటంతో పిచ్చి మొక్కలను జెసిబితో తొలగించి విద్యుత్ లైన్, బారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్య క్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.



# పల్లెల్లో కానరాని ఫాగింగ్

## ..వదలని దోమలు .. విడవని విషజ్వరాలు

## ..ఫాగింగ్‌కు నిధుల కొరత..మూలనపడిన మిషన్లు

## ...రోగాలతో ఆసుపత్రులు కిటకిట

<u>*మోతె,12సెప్టెంబర్,(ప్రభాతవార్త):*</u>

పల్లెల్లో జ్వరాలు విజృంభిస్తూ ప్రజలు మంచాన పడుతున్నా దోమల నివారణకు యంత్రాంగం సరైన చర్యలు తీసుకోవడంలేదు.చాలా గ్రామాలలో చిన్న,పెద్ద తేడా లేకుండా మలేరియా టైఫాయిడ్‌లతో పాటు ఇతర విషజ్వరాలబారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పల్లెల్లో పాలకవర్గాలు లేకపోవడంతో పరిశుభ్రత లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి.వీటి నివారణకు కనీసం నెలకు రెండు పర్యాయాలైనా ఫాగింగ్ చేయాలి.కాగా ఈ ప్రక్రియ కొన్ని పంచాయతీల్లోనే కనిపిస్తోంది. సగానికి పైగా గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలు చెడిపోవడంతో మూలనపడ్డాయి.ఇటీవల నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ యంత్రాలకు మరమ్మత్తులు చేయించాలని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు.పంచాయతీలకు ప్రత్యేక నిధులు లేక నేటి వరకు కార్యదర్శులు తమ సొంత నగదుతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలలో దోమల బెడద ఎక్కువై విషజ్వరాలు,డెంగీ, గొంతు,ఒళ్లు నొప్పులబారిన పడి ఆసుపత్రులపాలవడంతో నేడు అవి కిటకిటలాడుతున్నాయి.



### ఫాగింగ్‌కు నిధుల్లేవు:

గ్రామీణ ప్రాంతాలలో దోమలను నివారించేందకు తరచుగా ఫాగింగ్ చేయించాలి.ఇందుకోసం గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ నిధులనుండి ఫాగింగ్ మిషన్‌లను పెద్ద గ్రామ పంచాయతీలకు 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి కొనుగోలు చేశారు. కానీ వాటిని వినియోగించాలంటే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది.నేటికీ పంచాయతీ కార్మికులకే జీతాలు చెల్లించలేకపోవడంతో ఫాగింగ్ మిషన్లు పక్కన పెట్టారు.అప్పుడప్పుడు ఫాగింగ్ చేస్తున్నప్పటికీ దోమల బెడద మాత్రం తగ్గడంలేదన్న విమర్శలు ఉన్నాయి.

### రోజుకు రూ.10వేల ఖర్చు:

దోమల నివారణకు ఒక్కసారి ఫాగింగ్ చేసేందుకు వినియోగించే రసాయనాలకు ,ఇంధనంకోసం మండల కేంద్రంలో రోజుకు రూ.10వేల నుండి 12 వేల వరకు ఖర్చు అవుతుంది.గ్రామాల్లో అయితే రూ.3 వేల నుండి 5 వేల వరకు ఖర్చు అవుతుంది.దీంతో పంచాయతీల్లో నిధులు లేనందున గ్రామాలలో తమ సొంత ఖర్చులతో ఫాగింగ్ చేయలేమంటున్నారు.

### పారిశుధ్యం పనులు అంతంతే:

మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.కానీ ఈ గ్రామాలలో పారిశుధ్యం నత్తనడకన నడుస్తున్నాయి.శుభ్రం చేసి చెత్తను తీసుకువెళ్లే ట్రాక్టర్లు కూడా డీజిల్ లేకపోవడంతో అవికూడా మూల పడ్డాయి.దీంతో గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాలబారిన పడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ప్రత్యేక నిధులు కేటాయించాలి:

గ్రామాలలో పారిశుధ్యం పనులకోసం పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని గ్రామ కార్యదర్శులు కోరుతున్నారు. లేకుంటే గ్రామాలు మరింత అధ్వాన్నంగా మారే పరిస్థితి వస్తుందని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కా చేయాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

<u>*భువనగిరి ప్రభాతవార్త:*</u>



సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 17న నిర్వహించబోయే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించబడుతుందని, ఉదయం 10 గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థితికి ఎదగాలి

## -ఇతర రాష్ట్రాలకు అభివృద్ధిలో తెలంగాణ రోల్డ్ మోడల్


## -మహిళా సంఘాలు ఆర్థిక స్వాలంబన దిశగా ఎదగాలి

## -జిల్లాలో పర్యటించిన 16వ ఆర్థిక సంఘం సభ్యులు




<u>*భువనగిరి ప్రభాతవార్త:*</u>

గ్రామ పంచాయతీలల్లో అభివృద్ధి కార్యక్రమాలు బాగ జరుగుతున్నాయని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా అన్నారు. మంగళవారం భువనగిరి మండలం అనంతారం గ్రామాన్ని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా, మనోజ్ పాండా, జాయింట్ సెక్రెటరీ కే.కే.మీశ్రా, జాయింట్ డైరెక్టర్ దావిందర్ చోడా, డిప్యూటీ డైరెక్టర్ అభిషేక్ నందన్, అసిస్టెంట్ డైరెక్టర్ భద్ భేష్ హాజారికలు సందర్శించారు. గ్రామంలో ముందుగా పల్లె దావఖానాను సందర్శించి గ్రామీణులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛధనం-పచ్చదనం, పారిశుధ్యం కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ వారు తిలకించారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్‌లో నిర్మించిన అదనపు తరగతులను పరిశీలించారు. పాఠశాల చిన్నారులతో ముచ్చటించారు. పాం॰శ ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సభ్యులు అజయ్ నారాయణ ఝా మాట్లాడుతూ.. ఇక్కడి గ్రామ పంచామయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనానికి ఇతర రాష్ట్రాల నుండి రావడం జరగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా నిలిచిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామపంచాయతీలో పనులు బాగా జరుగుతున్నాయని, రాబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఆరోగ్యం, విద్యా రంగాలలో సేవలు ఇంకా పెరగాల్సి ఉందని, అంగన్వాడీలలో మహిళల అభ్యున్నతి కోసం ఇంకా ఎక్కువ పనులు చేపట్టాల్సి ఉందని అన్నారు. గ్రామపంచాయతీలు స్వతంత్రంగా తమ నిర్ణయాలను తామే తీసుకునే స్థితికి రావాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో స్వయం సహాయక మహిళా సంఘాలు భాగా పనిచేస్తున్నాయని, సూక్ష్మస్థాయి పరిశ్రమల ద్వారా మహిళాభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ..



ఈ జిల్లా చారిత్రక, సా ం స్ృ కృ తి క సంపద కలిగిన జిల్లా అని, ఎ ోచంపల్లి చేనేత రంగం ప్ర పం చంలోనే ప్రస ిద్ధి గాం చిందని, యా దగి రిగుట్ట, కొ లనుపాక దే వాలయాలు ఆధా ్యత్మి కతతో ప్రఖ్యాతి గాంచ ాయన్నారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలకు నేరుగా గ్రాంట్లు వస్తాయని, పారిశుద్యం, త్రాగునీటికి వినియోగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్తు గ్రాంట్లతో త్రాగునీటి వనరుల కోసం వినియోగించడం జరుగుతుందని, మండల పరిషత్ గ్రాంట్ల ద్వారా హెల్త్, డ్రైనేజీల వ్యవస్థ, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి వినియోగించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ నిధుల ద్వారా పారిశుధ్యం పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లను అప్ గ్రేడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ ఏర్పాటుతో పక్కాగా పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా వ్యవస్థలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నట్లు, పచ్చదనంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభలో సమాఖ్య మహిళలు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధి ద్వారా తాము చేపట్టిన పనులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్.వి.కర్ణన్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ అనితా రామచంద్రన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యశోద, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి నరసింహ, పైసల్ డిఆర్డిఓ సురేష్, అనంతారం మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13 నుండి 17 వరకు విద్రోహ దినంగా జరపండి

ప్రభాతవార్త, సూర్యాపేట:

సెప్టెంబర్ 13 నుండి 17 వరకు విద్రోహ దినంగా జిల్లా వ్యాప్తంగా జరపాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందడి దేవిడ్ కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాటల్లాడుతూ నిజాం ప్రభు భూస్వాములు, జాగీర్ దారుల, దేశముఖ్ల ద్వారా నిరంకుశ పాలను కొనసాగుతున్న సమయంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు పెల్లుబికాయన్నారు. దొరలకు, వారి గుండాలకు వ్యతిరేకంగా గుతపల సంఘం ఏర్పాటు చేసి సుమారు 3 వేల గ్రామాలను విముక్తి చేసి భూస్వాముల నుండి 10 లక్షల భూమిని పెదలకు పంపకం చేయడం జరిగింది. ఈ క్రమంలో ఖాసీం రాజ్వీ అకృత్యాలకు అడ్డు అదుపు లేకపోయిన సమయంలో వవిరోచితమైన సాయుదా పోరాటంలో 4000 వేల మంది తమ ప్రాణాలను త్యాగం చేయడం జరిగింది. 1948-సెప్టెంబర్-17 తారవాత కమ్యూనిస్టులపై ఆనాటి పాటేల్, నెహ్రూ సైనాసయలు విరుచుకుపడి అనేక దాదులు మహిళలపై అత్యాచారాలు, ప్రజలను ఊచకోత కోశారు. పారిపోయిన భూస్వాములకు తిరిగి భూములను వారికే ఒప్పచెప్పినారు. నిజాం చివరి రాజుకు సకల




సౌకర్యాలు. భారత ప్రభుత్వం కల్పించింది. అందుకే ఇది సెప్టెంబర్-17 విముక్తి కాదు, వియోచన కాదు మామ్మాటిఈక విద్రోహ దినం అన్నారు. జిల్లా వ్యాప్తంగా వాడవాడనా గ్రామ గ్రామాన సెప్టెంబర్ 17 విద్యజనం సభలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య కొనకుంట్ల ట్రైలు పోలవైన కిరణ్ వి. నరసింహారావు, పెద్దింటి అశోక్ రెడ్డి బండి రవి, రామ నర్సిరెడ్డి, బాణాల వినోద్ రెడ్డి, మందటి శ్రీధర్ వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు రావడంతో సర్వం కోల్పోయిన ఖమ్మం జిల్లా వాసులకు సూర్యాపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పసుమర్తి జ్యోతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి ఇంటర్నేషనల్ కార్యాలయం నుండి ఖమ్మం నిత్యవసర సరుకుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బియ్యము, నిత్యవసర సరుకులు, పిండి వంటలు, పండ్లు, బ్రెడ్లు, సబ్బులు, వాటర్ బాటిల్స్ 500 ప్యాకెట్ల పులిహోర ప్యాకెట్లు, చీరలు, దుప్పట్లు, టవల్స్, విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పలకలు, ప్యాడ్లు పంపిణీ చేయడం కొరకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. అడగగానే సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల లక్ష్మి, ఐపిసి గుండా



ఉపేందర్ గుడుగుంట్ల విద్యాసాగర్ ఆర్‌సిగుండా సుధా మాధురి, మిట్టపల్లి రమేష్ యూత్ క్లబ్ అధ్యక్షులు మాదుగుల మణికంఠ, వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ తెల్లాకుల శ్రీదేవి జెడ్ సి పసుమర్తి కృష్ణమూర్తి తెలుకుంట్ల వెంకన్న పాస్ట్ ప్రెసిడెంట్ చల్లా భారతి వాసవి వనిత గ్రూప్ సభ్యులు మేకప్ పద్మజ, నీలా ఉమా రాణి పాలవరపు భవాని, పొదుగంటి లీల సెక్రటరీ విజయ ట్రేజరర్ నల్లపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

## - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట:



పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసగాళ్లు అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి డబ్బును దొంగలించి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికతను సద్వినియోగం చేసుకొని, ప్రజల అవసరాలను ఎరగా వేసి సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ప్రజలు అజాగ్రత్తగా ఉండి అపరిచితులు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, పిన్ నంబర్, ఓటిపి నంబర్స్, ఆధార్, పాన్‌కార్డ్ నంబర్స్ తెలిపితే మోసపోతారు అని ఎస్పి కోరారు. ప్రజల సెల్ ఫోన్లకు, మెయిల్ అకౌంట్లకు బ్లూ లింక్ మెసేజ్‌లు పంపడం, అలాగే బహుమతులు వచ్చాయంటూ ప్రలోభ పెట్టడం, బ్యాంకులో వివరాలు తప్పుడుగా నమోదయాయని ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, ఇంట్లో వారికి లేదా స్నేహితులకు ఆరోగ్యం బాగాలేదు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తెలిసిన వాళ్ళ సోషల్ మీడియా అకౌంట్స్ నుండి మెసేజ్ పెట్టి డబ్బులు కావాలని అడగడం, వాహనాలు, ఫర్నిచర్, ఆర్నమెంట్స్ లాంటివి మీకు బహుమతి వచ్చినవి అని చెప్పడం, ప్రాసెసింగ్ ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే మీకు బహుమతులు అందిస్తామంటూ ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, మీ అకౌంట్‌కు మిస్టేక్‌లో డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యాయి అని తెలపడం ఇలాంటివి అన్ని సైబర్ మోసగాళ్లు ఎత్తుగడలు అని ప్రజలు గ్రహించాలి. ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు వినియోగదారుల్ని నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కాజేస్తున్నారు అన్నారు. సైబర్ మోసానికి గురై డబ్బు పోగొట్టుకుంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందిస్తే కేసు నమోదు చేసి మీ నగదును హోల్డ్ చేసే అవకాశం ఉన్నది. సైబర్ మోసానికి గురైన ప్రతి ఒక్కరూ కచినచతంగా పిర్యాదు చేయాలి. సైబర్ మోసాలను అరిట్టుడానికి ప్రజల జాగ్రత్తలు చాలా ముఖ్యమైనవి. సైబర్ మోసాల నివారణకు జిల్లాలో సైబర్ సెక్యూరిటీ సెల్ పటిష్టంగా పని చేస్తున్నది, సైబర్ సెక్యూరిటీ సెల్ పటిష్టంగా పని చేస్తున్నది, సైబర్ వారియర్స్ పనిని చేస్తున్నారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి కార్యచరణతో పని చేస్తున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, పోలీసు కలాజాత బృందం, సైబర్ సెక్యూరిటీ సెల్, స్థానిక పోలీసులు కళాశాలల్లో, కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నారు. అని ఎస్పీ అన్నారు.

## ప్రభుత్వం మహిళా సంఘాలని ప్రోత్సహిస్తుంది

తుర్కపల్లి ప్రభాతవార్త:

మహిళా సంఘాల్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని స్వర భారతి మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం అధ్యక్షురాలు కొడారి సుమలత ఆధ్వర్యంలో పిలుపు సమస్త సహకారంతో స్వర భారతి రజతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిల్వర్ జూబ్లీ జరుపుకున్నటువంటి స్వరభారతి మ్యాక్స్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇంతటి విజయానికి శ్రీకారం చుట్టి అహర్నిశలు వెనుకంటే ఉండి నడిపించిన పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్ధన్‌ను కొనియాడారు. ప్రభుత్వం మహిళా సంఘాల్ని ప్రోత్సహిస్తుందని, వారికి సరైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర భారతి అధ్యక్షురాలు కే.సుమలత, డాక్టర్ రుక్మిణీరావు, ఆశాలత, సీతా మహాలక్ష్మి, సంజయ్, నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినవా చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ సుహాసిని, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, రైతు స్వరాజ్ వేదిక కొండల్, నవీన్, డిడిఎస్ ప్రతినిధి కృష్ణవేణి, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్ధన్, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో యూస్సీ లక్ష్మీబాయి, ఏవో ఉమాశ్రీ పాల్గొన్నారు.

## రామకృష్ణ సాయి మందిరంలో గణనాథునికి బిల్వార్చన

### -నాణెంల దండ వేసిన ఇమ్మడి శ్రీను రమ దంపతులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొనసాగుతున్న ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాల్లో భాగంగా గురువారం విఘ్నేశ్వర స్వామి వారికి ఇమ్మడి శ్రీనివాసులు రమాదేవి దంపతులు బిల్వార్చన నిర్వహించారు. గత ఏడాది కరెన్సీ నోట్ల దండలు వేసి భక్తిని చాటుకున్న ఇమ్మడి శ్రీనివాస్ రమాదేవి దంపతులు ఈసారి 108 నాణెంలతో ప్రత్యేకంగా తయారు చేసిన మాలను స్వామివారి మెడలో వేశారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులతో శ్రీ స్వామివారికి భక్తి పాటలు పాడి పూజలు చేశారు. రాత్రి భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి.

## సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ భార్గవి, ఫైనాన్షియల్ లిటరసీ మనీషా అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి అంగన్వాడీ కేంద్రంలో వందరోజుల సంకల్ప్ కార్యకలాపాల్లో భాగంగా జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఆలేరు ప్రాజెక్టు మాదాపూర్ సెక్టార్ మహిళా సాధికారత బృందం మహిళలకు, అమ్మలకు, అత్తలకు సంబంధించిన హక్కులు లింగ వివక్షత, గృహహింస చట్టం, పీసీపీఎన్డి యాక్ట్ చట్టం, మహిళా ఆర్థిక అభివృద్ధి సుకన్య సమృద్ధి యోజన పథకం, పీఎం ఈజీపీ పథకం గురించి వివరించారు. ఇందులో భాగంగా అత్యవసర సమయంలో ఉపయోగించు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్లు చేల్డ హెల్ప్ లైన్ నెంబర్లు 1811098 సైబర్ క్రైమ్ 1930 గురించి చెప్పారు. ఇందులో భాగంగా చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓవీ రాజయ్య చారి, అంగన్వాడీ టీచర్ సులోచన, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ అంబికా తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న భజన కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అత్యంత సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాత్రివేళ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు భక్తులు పాల్గొని భక్తి పాటలు పాడుతూ భజన చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. పబ్బోజు రాధమ్మ, సకినాల శ్రీనివాసులు, సోమసాని చంద్రం, అనిల్, చామకూర భద్రయ్య, పొన్న సంతోష్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య, ఇమ్మడి నర్సింలు, ఇమ్మడి శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, పులిగిల్ల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, బుడమ సత్యనారాయణ, బుడమ నిశాంత్, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, కోనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.